
అనుదినం జనపక్షం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

శనివారం 08 ఏప్రిల్ 2023

మైనర్లు వాహనాలు నడపొద్దు

నవతెలంగాణ-తిరుమలగిరి

మైనర్లు వాహనాలు నడపరాదని తిరుమలగిరి పట్టణ ట్రాఫిక్ సబ్‌ఇన్‌స్పెక్టర్ శివకుమార్ తెలిపారు.శుక్రవారం తెలంగాణ చౌరస్తాలో మైనర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏండ్లు నిండని మైనర్లు వాహనాలు నడపరాదన్నారు.సెలఫోన్లు మాట్లాడుతూ రోడ్లు దాటొద్దని తెలిపారు.హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడపరాదన్నారు.అనంతరం మైనర్లు నడిపిన వాహనాలను స్టేషన్‌కు తరలించారు. తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

తుంగతుర్తి:కార్మికుల సంక్షేమం కోసం, వారి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నది కేసీఆర్ మాత్రమేనని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ కార్మిక విభాగం నియోజకవర్గ అధ్యక్షులు గౌడిచర్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన లేబర్ ఇన్సూరెన్స్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు గుండగానిరాములు, ఆటో యూనియన్ అధ్యక్షులు మోహన్లాల్, కార్మిక నాయకులు నరేష్‌గౌడ్, భవన నిర్మాణ మండల ప్రధాన కార్యదర్శి వెంకన్న, బద్రునాయక్,తునికి సతీష్, కూరపాటి సోమేష్, హనుమంతునాయక్,రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాలలో కనీస వసతులు కరువు



- విద్యార్థులు, ఉపాధ్యాయుల అవస్థలు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి పట్టణంలోని దేవరకొండ రోడ్డు మట్టిల్ల స్కూల్ పాఠశాలకు సమీపాన ఉన్న కేజీబీవీ పాఠశాలలో కనీస మౌలిక వసతులు లేక విద్యార్థినులు, ఉపాధ్యాయురాళ్లు నానా ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలకు స్వంత భవనం లేక పాత సిద్ధార్థ స్కూల్ నడిపిన పాత రేకుల షెడ్ల రూమ్‌లల్లోనే కేజీబీవీ పాఠశాల నడిపేందుకు 2018 సంవత్సరం నుంచి ఒప్పందం కుదుర్చుకొని లీజుకు తీసుకొని ఐదు సంవత్సరాలుగా ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యనందిస్తున్నారు. ఈ పాఠశాలలో మొత్తం 187 మంది విద్యార్థులు, 9 మంది ఉపాధ్యాయులు, మరో 10 మంది నాన్ టీచింగ్ సిబ్బందితో ఇరుకైన రేకుల షెడ్లలోనే విద్యను బోధిస్తున్నారు. పాఠశాలకు అనుకూలంగా ఈ బడి లేకపోవడంతో ప్రహరీ గోడ తక్కువ ఎత్తులో ఉండడం, విద్యార్థులకు కావలసిన టాయిలెట్లు, డామెంటరీ రూమ్స్ సక్రమంగా లేకపోవడం పాఠశాలకు ఇరువైపులా సీసీ కెమెరాలు, విద్యుత్ లైట్లు లేకపోవడంతో విద్యార్థినీలు, ఉపాధ్యాయురాలు రాత్రి సమయంలో నానా ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలో డ్రెయినేజీ నీరు మొత్తం డామెంటరీ రూమ్లు ముందు నిలిచిపోయి దుర్వాసన వస్తూ చెరువును తలపిస్తుంది. దీంతో దోమలు, ఈగలు పెరిగిపోయి విద్యార్థులు తరచూ జ్వరాల బారిన పడే ప్రమాదం ఉంది. పాఠశాలలో చెత్తాచెదారాన్ని మొత్తం పాఠశాల ఆవరణలోనే పోయడంతో చెత్త మొత్తం పెంటదిబ్బలుగా దర్శనమిస్తున్నాయి. పాఠశాలలో ఎక్కడ చూసినా అపరిశుభ్రతతో కండ్లకు కట్టినట్టు దర్శనమిస్తుంది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చినప్పుడు వాటిని చూసి దడుచుకునే పరిస్థితి ఏర్పడింది. మౌలిక వస్తువులు లేకపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు నానా ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలకు మెయింటెనెన్స్ బిల్లు వస్తున్నప్పటికీ ఎస్ఓ పట్టించుకోకుండా తన సొంత లాభానికి వాడుకుంటున్నట్లు సమాచారం. ఈ విషయంపై పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినా, ప్రజా ప్రతినిధుల్లకి తీసుకువెళ్లిన పట్టించుకున్న నాథుడే లేడు. ఈనెల 4న అర్ధరాత్రి 12 గంటల సమయంలో గుర్తు తెలియని ఓ వ్యక్తి పాఠశాల ప్రహరీ గోడ దూకి లోనికి ప్రవేశించి విద్యార్థినులు నిద్రిస్తున్న డార్మెటరీ రూమ్ లోపలికి వచ్చి ఓ విద్యార్థిని లెగ్గిన్‌ను కత్తెరతో కట్ చేస్తుండగా విద్యార్థిని లేచి అరిచింది. విద్యార్థులంతా భయభ్రాంతులకు గురై ఒక్కసారిగా కేకలు వేయడంతో ఉపాధ్యాయురాలు వచ్చేసరికి అగాంతకుడు గోడదూకి పారిపోయాడు. దీంతో విద్యార్థినులు తమ తల్లిదండ్రులకు విషయం తెలపడంతో తల్లిదండ్రులంతా వచ్చి పిల్లలను మూకుమ్మడిగా ఈనెల 5న సాయంత్రం ఇంటికి తీసుకువెళ్లారు. ఈ విషయంపై పాఠశాలలో ఆరోజు సాయంత్రం విద్యార్థి సంఘం నాయకులు, పత్రిక రిపోర్టర్లు, పోలీసులు తల్లిదండ్రులతో పాఠశాల మొత్తం నిండిపోయిన విషయం తెలుసుకున్న పోలీసులు



వెంటనే పాఠశాలకు వచ్చి ఎస్ఓ అస్రాఫ్ ఉన్నిసా బేగం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు. పాఠశాలలో ఈ సంఘటన జరగడంతో పదవ తరగతి విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ పరీక్షలకు హాజరవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పాఠశాలకు సీసీ కెమెరాలు, విద్యుత్ లైట్లు ఏర్పాటు చేసి మౌలిక వసతులు, సొంత భవన నిర్మాణానికి కృషి చేయాలని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కోరుతున్నారు.

చదువుకోవాలంటే భయమేస్తుంది

జీ. అనుష (టెన్త్ క్లాస్, పాఠశాల విద్యార్థి)



పాఠశాలలో మాకు, మా టీచర్స్‌కు సరైన మౌలిక వసతులు లేక చదువుకోవాలంటే భయమేస్తుంది. నానా ఇబ్బందులు పడుతున్నాం. ఇక్కడ నుంచి పాఠశాలను వెంటనే మరోచోటికి మార్చాలి. రాత్రి సమయంలో నిద్రించాలంటే భయం భయంగా ఉంది. పాఠశాలలకు సీసీ కెమెరాలు, లైట్లను ఏర్పాటు చేసి సెక్యూరిటీని పెంచాలి. లేదంటే మేము చదువుకోలేము.

పాఠశాలను వెంటనే వేరే చోటుకు మార్చాలి

ఎస్.కృష్ణయ్య (ముష్టిపల్లి, విద్యార్థి తండ్రి)



ఇక్కడ వసతులు లేనటువంటి కేజీబీవీ పాఠశాలను నూతనంగా నిర్మించే బిల్డింగ్ పనులు పూర్తయ్యే వరకు ఎక్కడైనా మరోచోటికి మారుస్తే బాగుంటుంది. పాఠశాలలో ఇలాంటి సంఘటనలు జరుగితే విద్యార్థులు భయభ్రాంతులకు గురై చదువు చదువుకోలేక పోతారు. అసలు ఇది పాఠశాల మాదిరిగానే లేదు. ఎస్ఓ ఇక్కడే ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి.

ఐదు సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్నాం

అస్రాఫ్ ఉన్నిసా బేగం (పాఠశాల ఎస్ఓ)



పాఠశాలకు సరిపడా తరగతి గదులు, ప్రహరీ గోడ, హాస్టల్ రూమ్స్, సీసీ కెమెరాలు, లైట్లు మౌలిక వసతులు లేక విద్యార్థినిలతో పాటు మేము కూడా మా పిల్లలతో సహా ఇక్కడే ఉంటూ విద్యార్థులను చూసుకుంటున్నాం. ఉదయం, రాత్రి సమయంలో నానా ఇబ్బందులు పడుతున్నాం. మేము ఏం చేసే పరిస్థితి లేదు. పలుమార్లు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాం. నూతన భవనం నిర్మిస్తున్నామని చెప్తున్నారు. పాఠశాలకు రాత్రి సమయంలో పోలీస్ సెక్యూరిటీని పెట్టి పెట్రోలింగ్ నిర్వహిస్తామని పోలీసులు చెప్పారు. కొంతమంది కావాలనే మా పాఠశాల మీద, నాపై కక్ష పూర్వకంగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. ఇది సరికాదు.

డీసీడీఈఓను, ఎస్ఓలను సస్పెండ్ చేయాలి

రమావత్ లక్ష్మణ్ నాయక్ (ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు)



కొండమల్లేపల్లి పట్టణంలో ఉన్న కేజీబీవీ పాఠశాలను పర్యవేక్షణ లేకుండా నిర్లక్ష్యం వహిస్తున్న జిల్లా డీసీడీవోను, ఎస్ఓలను వెంటనే సస్పెండ్ చేయాలి. పాఠశాల ఎస్ఓ పర్యవేక్షణ లేకుండా, పాఠశాలను పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా వారానికి రెండు రోజులు మాత్రమే పాఠశాలకు హాజరవుతుంది. మెయింటెనెన్స్ బిల్లులు వస్తున్నప్పటికీ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించడం లేదు. ఇలాంటి వారిపై ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి.

లీకేజీలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

- ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి
- విలేకరుల సమావేశంలో జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణలో జరిగిన లీకేజీలపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న లీకేజీలపై ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకోవడం తప్ప వాస్తవాలను ప్రజల ముందు ఉంచడం లేదన్నారు. సిటింగ్ జడ్జితో విచారణ జరిపించి వాస్తవాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రభుత్వాన్ని బదనాం చేయాలని బండి సంజయ్ పేపర్ లీక్ చేశారని పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు. అది వాస్తవమైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. లీకేజీలు చేసి విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో చేలగాట ఆడడం సరైంది కాదన్నారు. యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు పెద్ద ఎత్తున తరలివస్తుందని, కొనుగోలు చేపట్టకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పది, పదిహేను రోజుల నుండి కేంద్రాల వద్ద ధాన్యం రాశులతో రైతులు కాలం వెళ్లదీస్తున్నారని.. తక్షణమే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. యుద్ధ ప్రాతిపదికన కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని సూచించారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఐకేపీ కేంద్రాలను ప్రారంభించాలన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వం ఒకే పార్టీ, ఒకే మతం, ఒకే దేశంగా ఉండాలని మత విద్వేషాలు సృష్టిస్తుందని ఆరోపించారు. రాజకీయ ప్రయోజనాలు తప్ప ప్రజా సమస్యల పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని కోరారు. దేశంలో ప్రతిపక్ష పార్టీలను లొంగదీసుకునేందుకు దర్యాప్తు సంస్థలను మోడీ ప్రభుత్వం ఉపయోగించుకుంటుందని విమర్శించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, నూకుల జగదీశ్ చంద్ర, రాగిరెడ్డి మంగారెడ్డి, రేముదాల పరుశురాములు, పోలేబోయిన వరలక్ష్మి, తిరుపతి రామ్మూర్తి, సత్యనారాయణరావు, పాదూరి శశిధర్‌రెడ్డి, రొంది శ్రీనివాస్, పాపా నాయక్, పిల్లుట్ల సైదులు, కందూకురి రమేష్, దయానంద, వాడపల్లి రమేష్, మాధవరెడ్డి, సైదులు, బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా రంగాన్ని కాపాడేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి



- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో ఉపాధ్యాయులు, అధ్యాపకులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల, అధ్యాపకుల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీనాయక్, టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీ. వెంకటేశం, రాష్ట్ర కార్యదర్శి జీ. నాగమణి, జిల్లా ఉపాధ్యక్షులు బక్క శ్రీనివాస్‌చారి, జిల్లా కార్యదర్శిలు ఎం. శ్రీనివాస్ రెడ్డి, అడావత్ చిన్న వెంకన్న, వెంకన్న, చంద్రశేఖర్, సురేందర్‌రెడ్డి, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసు, ప్రతాపరెడ్డి, వేదశ్రీ, మధుసూదన్, అమరయ్య, సత్యం, సిహెచ్.శ్యామ్, బోదయానాయక్, దాశివ, సైదులు, హరి, నాగయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

దుంపల మల్లారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కరాటే , పాటల శిక్షణా తరగతులు

నవతెలంగాణ - భువనగిరి



జిల్లా కేంద్రంలోని బంజారాహిల్స్‌లో గల దుంపల మల్లారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ (డీఎంఎంటీ) ఆధ్వర్యంలో ఉచితంగా కరాటే, పాటల శిక్షణ అందిస్తున్నట్టు ట్రస్ట్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి ,ఎండి.జహంగీర్ తెలిపారు.శుక్రవారం డీఎంఎంటి భవన్‌లో వారు మాట్లాడుతూ కరాటే శిక్షణ ద్వారా పిల్లల శారీరక దారుఢ్యం పెరిగి, ఆత్మరక్షణ, మానసిక వికాసానికి దోహదపడుతుందన్నారు. కరాటే ద్వారా పిల్లలు ఆత్మవిశ్వాసం పెరిగి తమకు తాము రక్షణ లాగా ఉంటారని పేర్కొన్నారు. ఉచిత కరాటే శిక్షణ 8 నుండి 20 ఏండ్లు కలిగిన వారు ఈనెల 16 వరకు పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 23 నుండి ఉచిత పాటల శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పాటలు పిల్లల్లోనూ నైపుణ్యాన్ని, మానసికోల్లాసానికి ఉపయోగపడతాయన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఈనెల 20 వరకు పేర్లు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. అనుభవం కలిగిన గురువులతో శిక్షణ ఇవ్వబడునని , ఫోను నెంబర్లు 9603162544, 9951238203, 9912422334. సంప్రదించాలని కోరారు.

జాతీయ పంచాయతీరాజ్ పురస్కారాలలో అగ్రభాగాన తెలంగాణ

- మొత్తం27కు గాను 13 అవార్డులు దక్కించుకున్న రాష్ట్రం
- మంత్రి జగదీశ్‌రెడ్డి దత్తత గ్రామానికి జాతీయ అవార్డు,
- మహిళ స్నేహ పూర్వక పంచాయతీగా ఏపూర్ కు పురస్కారం
- పంచాయతీ రాజ్ దివస్ రోజున అవార్డుల ప్రదానం
- రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకొనున్న అవార్డు గ్రహీతలు

నవతెలంగాణ-సూర్యాపేట



సూర్యాపేట మహిళా చైతన్యానికి జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది.మంత్రి జగదీశ్‌రెడ్డి దత్తత గ్రామం ఏపూర్‌కు జాతీయ పురస్కారం ప్రకటించారు.జాతీయ స్థాయిలో మొత్తం 27 అవార్డులు ప్రకటిస్తే అందులో 13 సాధించుకున్న రాష్ట్రంగా తెలంగాణ తెలంగాణ రికార్డ్ నమోదు చేసుకుంది.యావత్ భారతదేశంలో అతిపెద్ద రాష్ట్రం ఉత్తరప్రదేశ్, తమిళనాడు, అస్సాం, అండమాన్ నికోబార్‌దీవులకు ఒక్కొక్కటి రాగా తెలంగాణ తర్వాత అతి చిన్న రాష్ట్రంగా ఉన్న కేరళకు 4,జమ్ముకాశ్మీర్‌కు 3,ఒడిస్సా 3,మహారాష్ట్రకు 3 అవార్డులు దక్కాయి.అదేవిధంగా 13 అవార్డులు దక్కించుకుని నెంబర్‌వన్ స్థానంలో నిలిచిన తెలంగాణ రాష్ట్రానికి చెందిన నాలుగు గ్రామపంచాయతీలు మొదటి ర్యాంక్స్ సాధించగా,రెండవస్థానంలో రెండు గ్రామ పంచాయతీలు,మూడవ స్థానంలో మరో మూడు గ్రామ పంచాయతీలు పురస్కారాలు పొందాయి.మహిళా స్నేహ పూర్వక పంచాయతీగా మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రాతినిధ్యం వహించడంతో పాటు స్వయంగా ఆయన దత్తత తీసుకున్న సూర్యాపేట జిల్లా సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని ఆత్మకూరుఎస్ మండలం ఏపూర్ గ్రామం మొదటి ర్యాంకు సాధించి జాతీయ స్థాయిలో పురష్కారం పొందింది.అదేవిధంగా సంపూర్ణ ఆరోగ్యం సాధించినందుకు గాను భద్రాచలం కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం గౌతమ్‌పూర్,సమృద్ధిగా నీటి సరఫరా లో జనగామ జిల్లా లింగాల ఘనపూర్ మండలం నెల్లుట్ల,సామాజిక భద్రత సాధించడంలో మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండలం కొంగట్‌పల్లిలు మొదటి ర్యాంక్‌తో పురస్కారాలు పొందాయి.అదేవిధంగా జోగులంబగద్వాల్ జిల్లా రాజోలి మండలం మనుదొడ్డి దారిద్ర్యనిర్మూలన, చక్కటి ఎ ్ రి ఎ ా ల న అందించినందుకుగాను వికారాబాద్ జిల్లా మొమిన్‌పేట మండలం చీమలదారి గ్రామ పంచాయతీలు జాతీయ స్థాయిలో రెండవ ర్యాంకు సాధించాయి.వీటితో పాటుగా క్లీన్‌అండ్‌గ్రీన్‌లో పెద్దపల్లి జిల్లా ఎలిగేయాడ్ మండలం సుల్తాన్‌పూర్,స్వయంసమృద్ధిగా మౌలిక సదుపాయాల కల్పనలో రాజన్నసిరిసిల్ల జిల్లా గంబిరావు పేట మండలం గంబిరావు పేట గ్రామ పంచాయతీలు మూడోర్యాంకులో పురస్కారం సాధించాయి.పంచాయతీరాజ్ దివస్ రోజున ఢిల్లీలో జరగనున్న కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదిముర్ము చేతుల మీదుగా అందుకో నున్నారు.ఇప్పటికే రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, లోకసభ సభ్యుల్లు, కలెక్టర్, సర్పంచ్, గ్రామ కార్యదర్శులకు ఆహ్వానాలు అందాయి.మహిళా స్నేహపూర్వక పంచాయతీగా ఇప్పటికే రాష్ట్ర స్థాయిలో పురస్కారం అందుకున్న మంత్రి జగదీశ్‌రెడ్డిదత్తత గ్రామం ఏపూర్ కు తాజాగా జాతీయ స్థాయిలో అదీ మొదటి తొమ్మిది ప్రాధాన్యతాంశాలలో మొదటి ర్యాంకు సాధించడాన్ని మహిళా చైతన్యానికి జరిగిన పురస్కారంగా భావిస్తున్నారు .గ్రామ పంచాయతీ సర్పంచ్,ఎంపీటీసీలతో సహా గ్రామ పంచాయతీలోని మొత్తం12 వార్డులకు గాను 7స్థానాలలో మహిళలు విజయం సాధించిన ఏపూర్ గ్రామపంచాయతీలో కార్యదర్శి ,వైద్యురాలు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మొత్తం మహిళలు ఉండి అందించిన సేవలు చాటుకున్న మహిళా చైతన్యానికి నిదర్శనంగా మారింది.దానికి తోడు గ్రామంలో 958 సభ్యులతో 93 స్వయం సహాయక సంఘాలు తీసుకున్న రుణాలు సద్వినియోగం చెయ్యడం తో రాష్ట్ర ప్రభుత్వం అనివార్యంగా పావల వడ్డీ జమ చేస్తోంది. అదే మహిళలు మూడు కోట్ల పెట్టుబడులతో మినీడెయిరీ, మిల్క్ సెంటర్లు,వివిధ రకాలైన పిండి మరలలో ఆర్థిక పరిపుష్టికి బాటలు వేసుకుంటుండగా మహిళలకు ఆత్మరక్షణార్థం సెల్ఫ్ డిఫెన్స్‌లో తర్ఫీదు నివ్వడం,ఆరోగ్యంపై అవగాహన పెంపొం దించడం, 100శాతం వ్యాక్సినేషన్, పోషకాహారం అందించడంలో ఏపూర్ గ్రామ పంచాయతీ సత్ఫలితలు సాదించినందుకు జాతీయ స్థాయిలో పురస్కారానికి మొదటి ర్యాంకు పొందితే... అదే గ్రామాన్ని మంత్రి జగదీష్‌రెడ్డి దత్తత తీసుకోవడంతో ఇప్పుడు అందరి దృష్టిని ఏపూర్ గ్రామం ఆకర్షిస్తుంది.

ఆయిల్ ఫామ్ సాగుతో రైతుల ఆర్థికాభివృద్ధి

- రాష్ట్ర అయిల్ ఫెడ్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి

నవతెలంగాణ- భువనగిరిరూరల్



అయిల్ ఫామ్ సాగుతో రైతులు ఆర్థికాభివృద్ధి సాధించొచ్చని రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మెన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణా రెడ్డి అన్నారు. శుక్రవారం భువనగిరి మండలం చీమలకొండూరు గ్రామ రైతు జగదీశ్వర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఆయన మొక్కను నాటి మాట్లాడారు. తెలంగాణ వ్యాప్తంగా రైతులు మూస పద్ధతిలో పంటలు పండిస్తున్నారని ,నీళ్ళు ఉంటే వరి లేకుంటే పత్తి పండించటం అలవాటు చేసుకున్నారని పేర్కొన్నారు. కాలానికి ,మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శ్రమ తక్కువగా ఉండి అధిక ఆదయనిచ్చే పంటల వైపు రైతులు అడుగులు వేయాలన్నారు..అందుకనుగుణంగా ఆయిల్ ఫామ్ సాగుతోనే రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయాలని సీఎం కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా ఆయిల్ ఫామ్ సాగు విస్తరణకు శ్రీకారం చుట్టారన్నారు.మరే ఇతర పంటల్లో లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సాహకాలు అందిస్తుందన్నింతు జగదీశ్వర్ రెడ్డి గారి వ్యవసాయ క్షేత్రంలో 4.5 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారని .ఇక్కడి ప్రాంత ప్రజలు కూడా అధిక సంఖ్యలో ఆయిల్ పామ్ సాగు వైపు అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పీటీసీ బీరుమల్లయ్య, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు కంచి మల్లయ్య, స్థానిక సర్పంచ్ కవిత, ఎంపీటీసీ కంచి లలిత,ఉపసర్పంచ్ నర్సింహ,ఆయిల్ ఫెడ్ జిల్లా అధికారి ప్రవీణ్, ఫీల్డ్ ఆఫీసర్ రజిని కుమార్ , రైతులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ ఎప్పుడో?



- రుణమాఫీ కోసం రైతులకు తప్పని నిరీక్షణ?

నవతెలంగాణ-చివ్వెంల

రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ ఎప్పుడు చేస్తుందోనని రైతులు ఎదురుచూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించడంతో రైతులు ఆశతో ఎదురుచూస్తున్నారు.రూ.25 వేల లోపు రుణమాఫీ ఉన్నవారికి పూర్తిస్థాయిలో అమలు చేసిన ప్రభుత్వం. రూ.50 వేల లోపు రుణమున్న రైతులతో పాటు లక్ష రూపాయలు రుణం తీసుకున్న రైతులకు మాఫీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించి అధికారంలోకొచ్చింది.తర్వాత రుణమాఫీని పూర్తిస్థాయిలో మాఫీ చేయకుండా ఊరిస్తూ కాలమెళ్లదీస్తుంది .రైతులు మాత్రం తమకు రుణమాఫీ ఎప్పుడు అవుతుందోనంటూ గంపెడాశతో ఎదురుచూస్తున్నారు.బ్యాంకుల్లో మాత్రం వడ్డీకి, వడ్డీ జమ చేస్తూ రైతులకు రుణభారం మోపుతున్నారని ఆరోపిస్తున్నారు. కొంతమంది బ్యాంకర్లు మాత్రం వడ్డీని ఏడాదికి వసూలు చేస్తూ ప్రభుత్వం రుణమాఫీ ప్రకటించిన తర్వాత అసలు డబ్బులను మాఫీ చేస్తామంటూ రైతుల నుంచి వడ్డీని వసూలు చేస్తున్నారు.పూర్తిస్థాయిలో రుణమాఫీని ప్రభుత్వం ఎప్పుడు అమలుపరుస్తుందోనని ఎదురుచూస్తున్నారు.ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి కేసీఆర్ 2018 డిసెంబర్ నాటికి రూ. లక్షలోపు ఉన్న పంట రుణాలను మాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో, శాసనసభ సాక్షిగా ప్రకటించిన విషయం తెలిసిందే.అనుకున్నట్లుగానే బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పంట రుణాలు మాఫీ అవుతాయన్న ధీమాతో రైతులు ఉన్నారు.స్వయానా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన ఇంతవరకు రుణాలు మాఫీ కాకపోవడంపై రైతులు ప్రభుత్వంపై విమర్శలు వ్యక్తం చేస్తున్నారు.

రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నాం

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు-ధరావత్ వీరన్ననాయక్



రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నా. ప్రభు త్వం మాఫీ చేస్తుందని ధీమాతో పంటలను చెల్లించలేదు.వడ్డీ ఎక్కువ అవుతుందని బ్యాంకు వాళ్లు చెబుతున్నారు. ప్రభుత్వం మాఫీ చేయను అంటే అప్పు చెల్లించుకునే వాళ్లం కదా.తిరిగి పంట రుణాల కోసం బ్యాంకులకు వెళ్లలేని పరిస్థితి.వెంటనే పంటరుణమాఫీ చేసి ఆదుకోవాలి.

వడ్డీ చెల్లించాలని బ్యాంకర్లు ఒత్తిడి చేస్తుండ్రు

లక్ష్మణ్‌రావు-రైతు (వట్టిఖమ్మంపహాడ్)



రుణమాఫీ కాక బ్యాంకులో వడ్డీలు పెరుగుతు న్నాయి. బ్యాంకర్లు వడ్డీలు చెల్లించమంటున్నారు. ప్రభుత్వం మాత్రమే రుణమాఫీ చేస్తామని చెప్పి ఏండ్లు గడుస్తున్నా రుణమాఫీ కాకపోవడంతో బ్యాంకర్లు ఒత్తిడి చేస్తున్నారు.ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా పంట రుణాలు మాఫీ చేసి ఆదుకోవాలి.

రైతులను రుణ విముక్తులను చేయాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు



సీఎం కేసీఆర్ ఎన్నికల సమయంలో, అలాగే అసెంబ్లీ సమావేశాలలో అనేకసార్లు రైతాంగానికి హామీ ఇచ్చారని నేటికీ ఆ హామీని అమలు చేయలేదు.రుణమాఫీ కాకపోవడంతో రైతాంగం అనేక ఇబ్బందులు పడుతున్నారు.రైతు ప్రభుత్వం అని గొప్పలు చెబుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ విషయంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదు.వెంటనే ఒకేదఫాలో రుణమాఫీ అమలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలి.లేనిపక్షంలో రైతులను పెద్దఎత్తున సమీకరించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం.

నీరుగారిపోయిన రుణమాఫీ వాగ్దానం

గ్రామీణపేదల సంఘం జిల్లా కార్యదర్శి కొనకంచి వీరభద్రయ్య



మొదటగా 25 వేల రూపాయలు మాఫీ చేస్తామని రెండో విడతగా 30 వేల నుండి 50 వేల వరకు మాఫీ చేస్తామని మూడో విడతగా లక్ష రూపాయలు మాఫీ చేస్తామని రైతులకు ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణ ప్రభుత్వం పెట్టింది.కానీ ఇప్పటికీ అది గాలిలో దీపంలాగా ఉండిపోయింది. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికిప్పుడు రైతులకు ఇచ్చిన రుణాలను మాఫీ చేయాలంటే వారు ఇచ్చిన డబ్బులు మాఫీ కావు.అసలు మాత్రం అదే విధంగా ఉంటుంది వడ్డీ మాత్రమే మాఫీ అవుతుంది.ఒక రూపాయికి ఒక రూపాయి అన్నట్టుగా వడ్డీ పెరిగి రెండింతలు అయినది.వడ్డీభారంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.దీని కారణంగా రైతు ఆత్మహత్యలు పెరుగుతున్నాయి.

మహిళా సాధికారితకు పట్టం

- ఏపూర్‌కు వరించిన నేషనల్ అవార్డు



ఆత్మకూర్ఎస్:మహిళా స్నేహపూర్వక పంచాయతీ విభాగంలో నేషనల్ లెవెల్ పంచాయతీ అవార్డు ను సూర్యాపేట జిల్లాలోని ఏపూర్ గ్రామం పొందింది. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి దత్తత గ్రామమైన ఏపూర్ గ్రామానికి మహిళా ప్రజాప్రతినిధులు, మహిళా ఉద్యోగుల సమిష్టి విజయం.మహిళా సాధికారితకు పట్టం కట్టారు. మహిళలను అన్ని రంగాల్లో భాగస్వామ్యం చేస్తూ మహిళల సాధికకారిత సాదించినందును సూర్యాపేట జిల్లా ఏపూరు గ్రామానికి మహిళా స్నేహ పూర్వక పంచాయితీ విభాగంలో జాతీయ స్థాయాలో అవార్డు వరించింది.ఆత్మకూర్(ఎస్) మండలంలోని ఏపూరు గ్రామం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి దత్తత గ్రామం కావడంతో ఈ గ్రామాన్ని అన్ని విభాగాల్లో అభివృద్ధి చెందుతుండగా ఏపూరు గ్రామంలో మహిళలకు అన్ని రంగాల్లో ఎక్కువ ప్రాధాన్యత కల్పించడం, భాగస్వామ్యాలు చేయడం, మహిళలకు, బాలికలకు ఆత్మరక్షణ కోర్సులు నేర్పించడం, ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలపై అవగాహన కల్పించి వినియోగించుకునేలా స్థానిక మహిళా సర్పంచ్ సానబోయిన సరిత ఎనలేని కృషి చేస్తున్నారు. దీంతో పాటు కుటుంబ ఆర్థిక విషయాలలో భాగస్వామ్యం అయ్యే విధంగా చైతన్యవంతులుగా చేయడంతో ఏపూర్ గ్రామం దీన్ దయాల్ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారం మహిళా స్నేహపూరిత గ్రామపంచాయతీ విభాగంలో జాతీయ స్థాయిలో ప్రథమస్థానంలో నిలిచింది. ఢిల్లీలో ఈ నెల 17, 24వ తేదీలలో జరిగే పంచాయతీ దినోత్సవాలలో రాష్ట్రపతి ద్రౌపదిముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకోనుండగా మొదటగా ఈనెల 17న ఏపూరు గ్రామ పంచాయతీపై తీసిన లఘుచిత్రాన్ని రాష్టపతి తిలకించనున్నారు. జాతీయస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచిన ఏపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ సానబోయిన రజిత, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాటిల్‌హేమంత్ కేశవ్, పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీఓ, ఎంపీవో, డీఎల్‌పీఓ, డీపీఓ, డీఆర్‌డీఓ, జెడ్పీ సీఈఓలను కలెక్టర్ ఎస్.వెంకట్రావు అభినందించారు.మంత్రి జగదీశ్‌రెడ్డి కృషితో జాతీయ స్థాయిలో అవార్డు రావడం అభినందనీయమని కలెక్టర్ తెలిపారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ



సుధారాణి చిత్రపటానికి నివాళులు

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డుకు చెందిన దేవరశెట్టి సుధారాణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన ఈదుల యాదయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన అరువై వేల రూపాయల చెక్కును శుక్రవారం తెలంగాణ శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి శుక్రవారం ఊరుమడ్లలోని తన నివాసంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, గ్రామ మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, మర్రి రమేష్, రాసమల్ల వెంకన్న పాల్గొన్నారు. లబ్దిదారుడు గుత్తాకు కృతజ్ఞతలు తెలిపారు.

గోపాల్ కుటుంబాన్ని పరామర్శించిన జూలకంటి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఉప్పుల గోపాల్ కుటుంబాన్ని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పరామర్శించారు. నల్లగొండ మండలం చందనపల్లి గ్రామానికి చెందిన ఉప్పుల గోపాల్ కుమారుడు ఉప్పుల అజయ్ రోడ్డు ప్రమాదంలో ఇటీవలే మరణించారు. శుక్రవారం జూలకంటి రంగారెడ్డి ఆధ్వర్యంలో నల్లగొండ మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున పరామర్శించి కుటుంబానికి ధైర్యం చెప్పి అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు.

అభివృద్ధిలో ఆదర్శం తెలంగాణ

- ఆత్మీయ సమ్మేళనంలో జెడ్పీ చైర్మెన్, ఎమ్మెల్యే

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని జడ్పీ చైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ నాయకులు అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి పట్టణంలోని విజయలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. గ్రామ గ్రామాన ఉన్న ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తలు అందరూ కూడా పార్టీ అభివృద్ధి కోసం గెలుపు కోసం కృషి చేస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కడారి అంజయ్య యాదవ్, మారం రవీందర్‌రెడ్డి, కొండమల్లేపల్లి సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ గౌడ్, రైతుబంధు అధ్యక్షులు కే.లింగారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆర్.దసరు నాయక్, జెడ్పీటీసీ సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, ముచ్చర్ల ఏడుకొండలు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

కోటికి చేరిన కంటివెలుగు

- కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే భాస్కరరావు

నవతెలంగాణ-దామరచర్ల



అంధత్వ రహిత తెలంగాణే లక్ష్యం అనే నినాదంతో జనవరి 18న సీఎం కేసీఆర్ ప్రారంభించిన రెండో దశ కంటి వెలుగు కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా కోటి మందికి చేరింది. దీంతో శుక్రవారం దామరచర్ల మండల కేంద్రంలోని కంటి వెలుగు శిబిరంలో మిర్యాలగూడ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు శుక్రవారం కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా 1 లక్ష 53 వేల 655 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. ఇందులో 38 వేల 689 మందికి కంటి అద్దాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. అనంతరం సీఎం సహాయ నిధి ద్వారా దామరచర్ల మండల వ్యాప్తంగా 24 మందికి మంజూరు అయిన 10 లక్షల 94 వేల రూపాయల విలువ గల చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ జిల్లా వైస్ చైర్మెన్ నారాయణరెడ్డి, జిల్లా రైతు బంధు సమితి సభ్యులు వీరకోటి రెడ్డి, జడ్పీటీసీ లలిత హతిరం, ఎంపీపీ డీ.నందిని రవితేజ, మైనారిటీ నాయకులూ యూసుఫ్, ఖాసిం, మండల కో ఆప్షన్ సభ్యులు నాగుల్ మీరా, దామరచర్ల మండల ప్రధాన కార్యదర్శి డీ.వెంకటేశ్వర్లు, పెద్దకోటిరెడ్డి, ఎంపీటీసీ ఎస్.సైదిరెడ్డి, బీ.లక్ష్మి సత్యనారాయణ, సర్పంచ్లు లింగారెడ్డి, మాజీ సర్పంచ్ నర్సయ్య, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులు రాకుంటే ఆరోగ్యంగా లేనట్టే

- ఐఎంఏ ద్వారా సేవా కార్యక్రమాలు
- ఐఎంఏ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ సుచరిత

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



వ్యాధులు రావడం లేదు.. నేను ఆరోగ్యంగా ఉన్నాను అని అనుకుంటే పొరపాటు పడినట్లేనని, మనిషికి వ్యాధులు వస్తూపోతూ ఉంటాయని, అవి సమతూకంలో ఉన్నప్పుడే మనిషి ఆరోగ్యంగా ఉన్నట్లు లెక్కించాలని ఐఎంఏ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ సుచరిత అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐఎంఏ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఐఎంఏ చేపట్టే కార్యక్రమాలు మానవ మనుగడకు తోడ్పాటునిస్తున్నాయని, ప్రతి ఒక్కరు ఆరోగ్యాన్ని ప్రాథమిక హక్కుగా భావించాలని తెలిపారు. ఆధునిక ప్రపంచంలో మానవ జీవనసరళిలో వచ్చిన మార్పులతో శారీరక శ్రమ తగ్గి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని, గుప్పెడు మాత్రలు, గుండెలో స్టంట్లు, క్యాన్సర్, తదితర దీర్ఘకాలిక వ్యాధులతో జీవించాల్సి వస్తుందన్నారు. అనంతరం ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పుల్లారావు మాట్లాడుతూ ఐఎంఏ ప్రజల పక్షానే ఉంటుందని తెలిపారు. అందరికీ ఆరోగ్యం అనే కార్యక్రమం గతంలోనూ ఉందని కలరా, టీబీ, పోలియో వంటి వాటిని జయించామని నేడు క్యాన్సర్, బీపీ, షుగర్, ఇతర దీర్ఘకాలిక వ్యాధులను జయించడం కోసం పోరాటం చేయాలన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఎన్జీ కళాశాల వరకు ర్యాలీ నిర్వహించామని తెలిపారు. ఈ సమావేశంలో ఐఎంఏ జిల్లా కార్యదర్శి అనిత పుల్లారావు, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ హేమలత, డాక్టర్ శోభారాణి, డాక్టర్ రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



పేపర్ లీకేజీ కారకులను శిక్షించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

పదోతరగతి ప్రశ్నపత్రం లీకేజీకు కారణమైన బండి సంజయ్‌ను, ప్రశ్నపత్రం లీకేజీకి కారణమైన కారకులను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో శుక్రవారం బస్టాండ్ ముందు దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర సైదానాయక్ మాట్లాడుతూ.రాష్ట్రంలో జరుగుతున్న లీకేజీలపై ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకోవడం తప్ప వాస్తవాలను ప్రజల ముందు ఉంచడం లేదన్నారు. సిటింగ్ జడ్జితో విచారణ జరిపించి వాస్తవాలను ప్రజలకు విద్యార్థులకు వివరించాలని సూచించారు. ప్రభుత్వాన్ని బదనాం చేయాలని బండి సంజయ్ పేపర్ లీక్ చేశారని పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు. అది వాస్తవమైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. లీకేజీకి కారకులైన వ్యక్తులను కఠినంగా శిక్షించేంత వరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి జగన్ నాయక్, ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, తరుణ్, సూర్య , ఉపేందర్, కనక సాయి, కిరణ్, కిషోర్, బిస్మిల్లా, సునీల్ రెడ్డి, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో నోటిఫికేషన్ పట్ల హర్షం

- టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో సీఎం కేసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



రాష్ట్రంలోని గురుకులాల్లో 9,231 ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా కేంద్రంలోని బీసీ స్టడీ సర్కిల్లో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్ఎస్ అధినేత సీఎం కేసిఆర్ చిత్రపటానికి నిరుద్యోగులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున మాట్లాడారు. ఇప్పటికే ఒక లక్షా ముప్పైరెండు వేల ఉద్యోగాలు భర్తీచేసి మరో తొంభైవేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇస్తూ విద్యార్థులకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండాగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి నాయకులు నోముల క్రాంతి కుమార్, రవిందర్, శంకర్, భింధుశ్రీ, లలిత, స్వప్న, రేణుక, జయశ్రీ, శ్రీవాణి, స్వేత, నవ్య, మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల పక్షాన బీఎస్పీ పోరాటం

- లీకేజీలకు పాల్పడిన చైర్మెన్, సభ్యులను తొలగించాలి
- విలేకరుల సమావేశంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న పార్టీల విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థుల పక్షాన బహుజన సమాజ్ పార్టీ పోరాటం చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో పేపర్ లీకేజీ వ్యతిరేక పోరాట కమిటీ ఏర్పాటైనట్లు వివరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ యూనివర్సిటీలలో ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదని, అధ్యాపకుల భర్తీని పూర్తిగా విస్మరించారని విమర్శించారు. విద్యా నిలయాలైన యూనివర్సిటీలు ఎవరి సొత్తు కాదని, విద్యార్థుల పోరాటం లేకపోతే తెలంగాణ రాష్ట్ర ఏర్పడేది కాదని చెప్పారు. కూతురు జైలుకు పోకుండా కాపాడడంపైన ఉన్న శ్రద్ధ విద్యార్థులపై లేకపోవడం బాధాకరమన్నారు. జిల్లా మంత్రి పేపర్ లీకేజీ కామన్ అని పేర్కొనడం కోతికి కొబ్బరిచిప్ప దొరికింది అనడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఎవరు కోతులో ప్రజలే త్వరలో నిర్ణయిస్తారని పేర్కొన్నారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీలకు కారకులైన కమీషన్ చైర్మెన్, సభ్యులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. 3వ తేదీన పదవ తరగతి లీకేజీపై అధికారులను తొలగించారని, 4వ తేదీన హిందీ పేపర్ లీకేజీపై 48 గంటల్లోనే నిందితులు, ప్రధాన సూత్రధారులను అరెస్ట్ చేశారని, టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీలు జరిగాయని తెలిసిన దొంగలను ఎందుకు పట్టుకోవడం లేదో చెప్పాలన్నారు. పదవ తరగతి విద్యార్థుల జీవితాలను ఆగం చేయాలని చూసిన బిజేపి ఈ రాష్ట్రానికి అవసరం లేదన్నారు.బోర్డు ప్రక్షాళన చేయకుండా పరీక్ష పెట్టాలని చూస్తే అన్ని పార్టీలతో కలిసి పరీక్ష అడ్డుకుంటామని హెచ్చరించారు. కేసు సీబీఐకి అప్పగించి, సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరపాలని ఈ నెల 18 న అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఇందిరాపార్క్‌లో జరగబోయే మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కో ఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్ చౌహాన్, రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ సాంబశివగౌడ్, రాష్ట్ర మహిళా నాయకురాలు నర్ర నిర్మల, జిల్లా అధ్యక్షులు పూదరి సైదులు, జిల్లా ఇన్‌చార్జి అనిల్, గోవింద్, నాయకులు కోడి భీం ప్రసాద్, ఒంటెపాక యాదయ్య, దున్న లింగస్వామి, నరసింహ, సైదులు జిల్లా మహిళా నాయకురాలు కవిత, శోభ, తదితరులు పాల్గొన్నారు.



పూలే జయంతిని అధికారికంగా నిర్వహించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈనెల 11న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం మిర్యాలగూడలో పూలే విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే సేవలను కొనియాడారు. జ్యోతిరావు పూలే అందరి నాయకుడని ప్రభుత్వం పూలే జయంతిని సెలవుదినంగా ప్రకటించి అధికారికంగా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు పోలిశెట్టి అజయ్, వేములపల్లి మండల అధ్యక్షులు ఇంద్రచారి, జానపాటి రవి, సోషల్ మీడియా ఇన్‌చార్జి గంగాధర్, రవి, మహేష్, సంతోష్, సిద్దు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పండుగలు ఐక్యతకు నిదర్శనం

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



పండుగలు కుల మతాల ఐక్యతకు నిదర్శనమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సరాయి మీర్ ఆలం మసీదులో ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మైనార్టీల అభివృద్ధి కోసం కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ముస్లిం మైనార్టీల కోసం తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు. ఇఫ్తార్ వేడుకల సందర్భంగా ఆయనకు కో ఆప్షన్ సభ్యులు ఎండీ.వాజిద్ అలీ శాలువా కప్పి ముస్లిం ఆచారం ప్రకారం టోపీని అలంకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, మస్జిద్ మౌలానా ఇబ్రహీం, మసీద్ కమిటీ కార్యదర్శి మహమ్మద్ జాన్, మహమ్మద్ సాదత్ అలీ వార్డు సభ్యులు ఎండి అజీజ్ , చాంద్ పాషా, ఆసిఫ్ అలీ, మగ్దుం అలి జుబేర్ బషీర్ నజీర్ వాజిద్ జమాల్ గ్సౌస్, ఆసిఫ్ నయీం, పాల్గొన్నారు.

దైవ చింతనతో మానసిక ప్రశాంతత

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్
- ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-చింతపల్లి



దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం చింతపల్లి మండలం మధనపురం గ్రామంలోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయం కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కల్గి ఉండాలన్నారు. శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కమిటీ చైర్మెన్‌గా గండికోట శ్రీనివాస్, ధర్మకర్తలుగా కాసాని జంగయ్య, పడాల లింగయ్య, మారగోని యాదయ్య, మోక్తాల బిచ్చమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌ని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉడుత అఖిల, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, చింతపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ గోపిడి కిష్టారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్ రావు,ఉపాధ్యక్షుడు ఉజ్జిని రఘురాంరావు, బీఆర్ఎస్ నాయకులు ఉడుత అక్రంయాదవ్, మాస భాస్కర్, సమ్మిడి కిరణ్ కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-నల్లగొండ రూరల్



ది నల్లగొండ ఫైనాన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని క్లాక్‌టవర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి శుక్రవారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యాపారస్తులు వ్యాపార దృక్పథమే కాకుండా సమాజంలో సేవ దృక్పథం అలవాటు చేసుకోవాలన్నారు. చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీరుస్తున్న ఫైనాన్స్ అసోసియేషన్ సభ్యులను ఆయన అభినందించారు. అసోసియేషన్ అధ్యక్షులు ఆమంచి రాజలింగం మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యుల సహకారంతో గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి డాక్టర్ పుల్లారావు, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, రిటైర్డ్ లెక్చరర్ లింగయ్య గారు మందడి నర్సిరెడ్డి, ఫైనాన్స్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు గాదే శంకర్‌రెడ్డి, లీగల్ అడ్వైజర్ ఐతరాజు మోహన్, కార్యదర్శి వల్లందాసు కోటయ్య, కార్యవర్గ సభ్యులు రాచకొండ వెంకటేశ్వర్లు, కమ్మంపాటి నరసింహ, చిట్టి మల్ల జానయ్య, చిట్టిమల్ల దశరథ, తదితరులు పాల్గొన్నారు.



వీఓఏలా సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ -తిరుమలగిరిసాగర్

వీఓఏల సమస్యలను పరిష్కరించాలని మండల వీఓఏల అధ్యక్షులు రమావత్ బాలకృష్ణ పట్నాయక్ అన్నారు. శుక్రవారం సెర్ప్ వీఓఏల సమస్యల పరిష్కారంపై ఏపీఎం.లక్ష్మీనారాయణకు వీఓఎలతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వీఓఏల సమస్యలు పరిష్కరించేంత వరకు ఆన్‌లైన్ పనులను, ఆఫ్‌లైన్ పనులను కొనసాగించమన్నారు. వీఓఏలకు నెలకు 20 వేల రూపాయల వేతనం చెల్లించాలని అన్నారు. సమస్యలు ప్రభుత్వం తీర్చేవరకు వరకు ఈ సమ్మె కొన సాగిస్తిమని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గయ్య, పాపయ్య, కలమ్మ, మరియమ్మ, రజిత, కళావతి, కవిత, లాలు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలపై భయాందోళనలు అక్కరలేదు

- విద్యార్థులు నిర్భయంగా రాయొచ్చు
- విద్యార్థులకు బంజారా ఉద్యోగుల సంఘం భరోసా

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధ్వర్యంలో పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా జరుగుతున్నాయని విద్యార్థులు ఎటువంటి భయాందోళనాలకు గురికావాల్సిన అవసరం లేదని, నిర్భయంగా పరీక్షలు రాసి మంచి గ్రేడింగ్ సాధించాలని బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ దశరత్ నాయక్ కోరారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పరీక్షలు ప్రారంభం ఐన దగ్గర నుంచి ప్రతిరోజూ పేపర్ లీక్ పేర్లతో పత్రికలు, టెలివిజన్‌లలో వార్తలు వస్తుండడంతో అసలు పరీక్షలు జరుగుతాయా? వాయిదా పడతాయా? అని ప్రతిరోజూ అటు విద్యార్థులు ఇటు వారి తల్లిదండ్రులు ఆందోళనలకు గురైతున్నారని తెలిపారు. మరో వైపు విద్యార్థులు పరీక్షలకు భయంతో సరిగా సిద్ధం కాలేకపోతున్నారని చెప్పారు. జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో పరీక్షలు పక్కడ్బందీగా జరుగుతున్నాయని ఎటువంటి రాజకీయ జోక్యం పరీక్షలలో అవసరం లేదన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలు పరీక్షలకు సిద్ధం అయ్యేలా చూసుకోవాలని పరీక్షలపై ధైర్యం కల్పించాలని కోరారు.

రాజ్యాంగంలో ముఖ్యమైనది భావ ప్రకటన స్వేచ్ఛ

- ప్రకృతి కవి, వాగేయా కారులు జయరాజు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



భారత రాజ్యాంగంలో అతి ముఖ్యమైనది భావ ప్రకటన స్వేచ్ఛ... అది రాజ్యాంగంలో ఇమిడి ఉంది.. భావ ప్రకటన స్వేచ్ఛ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రముఖ ప్రకృతి కవి, వాగేయా కారులు జయరాజు అన్నారు. శుక్రవారంజిల్లా కేంద్రంలోని యూటీఎఫ్ భవనంలో బహుళ సాహితీ నల్లగొండ ఆధ్వర్యంలో భావ ప్రకటన స్వేచ్ఛ అనే అంశంపై చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. భారతీయ సంస్కృతి, జీవన విధానం చాలా గొప్పది అన్నారు. మహనీయులైన గౌతమ బుద్ధుడు, జ్యోతిరావు పూలే, సావిత్రి పూలే ఇక్కడే జన్మించారని, గౌతమ బుద్ధుడు ప్రపంచాన్నే ప్రభావితం చేశాడని తెలిపారు. అలాంటి గొప్ప సాంస్కృతిక జీవన విధానం ఉన్న ఈ దేశంలో మత, కుల చాదస్తాలు పెరిగి గొడవలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. దేశంలో ఘర్షణలు పెరిగి భారతీయ తాత్విక జీవన విధానాన్ని దెబ్బతీస్తున్నాయని ఆవేదన చెందారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో ఏ జీవన విధానాన్ని తెలిపాడో ఆ జీవన విధానాన్ని ప్రజలకు చెప్పడం కోసం రాజ్యాంగబద్ధంగా ప్రజలు నడవడం కోసం మేధావులు, కవులు, కళాకారులు చర్చించడం అనేది శుభ పరిణామం అన్నారు. తెలంగాణ పౌర స్పందన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూరు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్వేచ్ఛ జేఏసీ కన్వీనర్ రమేష్, కవి విమర్శకులు, సాహిత్య చరిత్రకారులు డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి, కవి విమర్శకులు సామిడి జగన్‌రెడ్డి, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు, ఇతర కవులు, విమర్శకులు వాగ్గేయకారులు, సామాజిక అధ్యయన వేదిక, ఐద్వా, కుల వివక్ష పోరాట సమితి, అభ్యుదయ అధ్యయన వేదిక, తదితర సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

అవినీతిపై యుద్ధానికి యూత్ కాంగ్రెస్ సిద్ధం

నవతెలంగాణ-నకిరేకల్

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను దోచుకుంటున్న అవినీతిపరులపై యుద్ధం చేయడానికి యూత్ కాంగ్రెస్ సిద్ధం అవుతోందని బూత్ జోడో యూత్ జోడో తెలంగాణ ఇన్‌చార్జి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నకిరేకల్ నియోజకవర్గం కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గుండా జలందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బూత్ జోడో యూత్ జోడో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నీళ్లు, నియామకాల కోసం ఎన్నో పోరాటాలు చేస్తూ, విద్యార్థులు ఆత్మబలిదానాలకు పాల్పడుతుంటే సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే, ఇప్పటికీ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి బూత్ కు సంబంధించిన ఓటర్లను సమన్వయపరుచుకోవడమే బూత్ జోడో యూత్ జోడో ముఖ్య ఉద్దేశ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజా రమేష్, సీనియర్ నాయకులు జఠంగి వెంకటనర్సయ్య, బడుగుల చంద్రశేఖర్ యాదవ్, బొంబాయి శ్రీను, మాచర్ల శ్రీను, ఒంటే పాక తిరుమలేశ్, వేణు, పావురాల సైదులు, పజ్జూరి లింగస్వామి, బొజ్జ చంటి పాల్గొన్నారు.

వందే భారత్ రైలుకు స్వాగతం పలకాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్



సికింద్రాబాద్ నుండి నల్లగొండ మీదుగా తిరుపతి వెళ్లే వందే భారత్ రైలు చిట్యాల రైల్వే స్టేషన్‌లో మధ్యాహ్నం 12 గంటల నుండి 1 గంటల మధ్యలో ఆగుతుందని ప్రజలందరూ రైల్వే స్టేషన్‌కి వచ్చి స్వాగతం పలికాలను రైల్వే ఏఎస్ఐ వెంకన్న కోరారు. శుక్రవారం చిట్యాల పట్టణంలో ఊరుమడ్ల రోడ్డులోని రైల్వే ట్రాక్ వద్ద ప్రజలకు రైలు పట్టాలు దాటడం గురించి ఆయన అవగాహన కల్పించారు. రైలు స్పీడుని అంచనా వేయడం కష్టమవుతుందని, రైల్వే ట్రాక్ దాటే సమయంలో అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటిస్తూ దాటాలని తెలిపారు.

9న సీపీఐ,సీపీఐ(ఎం) రాష్ట్రస్థాయి ఉమ్మడి సమావేశాన్ని జయప్రదం చేయండి

నవతెలంగాణ-సూర్యాపేట

ఈ నెల 9వ తేదీన హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగే సీపీఐ,సీపీఐ(ఎం) రాష్ట్రస్థాయి ఉమ్మడి సమావేశాన్ని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.సమావేశంలో దేశంలో, రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారం కోసం రానున్న రోజులు తీసుకోవాల్సిన కర్తవ్యాలను గురించి చర్చిస్తామన్నారు.రానున్న ఎన్నికల్లో వామపక్షాలు కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తాయన్నారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సీపీఐ అఖిల భారత ప్రధాన కార్యదర్శి డి.రాజా హాజరవుతున్నారని తెలిపారు.ఈ సమావేశానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ మండల, జిల్లా కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

ధాన్యం కొనుగోలుకేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

రైతుల ధాన్యం కొనుగోలు కోసం వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం అమరవరం గ్రామంలో వరి పంటలను ఆయన పరిశీలించి మాట్లాడారు.మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోనూ వరికోతలు మొదలయ్యాయన్నారు.అయినప్పటికీ గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు షేక్, సైదా, బుద్ధి, బాలసైదులు, రైతులు తోట సైదయ్య, గురుస్వామి, సైదిరెడ్డి, రమణ, లక్ష్మమ్మ, వెంకటమ్మ పాల్గొన్నారు.





ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీ

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్‌కేంద్రంలో శుక్రవారం ప్రాథమికఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ కోటాచలం పాల్గొని మాట్లాడారు. ప్రజలు ఆరోగ్య పట్ల శ్రద్ధ తీసుకోవాలని, ప్రతి ఉదయం,సాయంత్రం వేళలో నడక, యోగా, వ్యాయామం చేయాలన్నారు.ఎక్కువగా చిరుధాన్యాలతో కూడిన ఆహారం ఎక్కువగా తీసుకోవాలన్నారు.జంక్ ఫుడ్ నుండి దూరంగా ఉండాలని, ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ బిచ్చునాయక్, డాక్టర్ వాసవి, సూపర్‌వైజర్ రామచంద్ర, నర్సింహారెడ్డి,శ్రీలత,రమాదేవి,సంధ్యారాణి, ధనమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



పెండింగ్ డీఏలు విడుదల చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఉపాధ్యాయుల పెండింగ్ డీఏలు విడుదల చేయాలని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు జి.సదానందంగౌడ్ డిమాండ్ చేశారు.శుక్రవారం ఆసంఘం భవన్‌లో సూర్యాపేట జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు బంధం వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జాప్యం లేకుండా వెంటనే పీఆర్సీ కమిటీని వేయాలన్నారు. బదిలీలు, ప్రమోషన్లు వేసవి సెలవుల్లోనే చేపట్టాలన్నారు.పెండింగ్ ఏరియాస్ నుండి డీఏలను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలన్నారు.పదవతరగతి ప్రశ్నాపత్రాలు లీకేజీలో బాధ్యులైన ఉపాధ్యాయులను తొలగించండం సరైన చర్య కాదన్నారు.సీసీఏ రూల్స్ ప్రకారం సస్పెండ్ చేస్తే సరిపోతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఓరుగంటి నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు కేవీ.సత్యనారాయణ, మాశెట్టి శ్రీనివాస్, పి.వెంకటేశ్వర్లు,రాంరెడ్డి, బూర వెంకటేశ్వర్లు, ఎ.శ్రీనివాస్, బి.పవన్ తదితరులు పాల్గొన్నారు.

సంకినేని ఒక రాజకీయ వ్యభిచారి

నవతెలంగాణ-సూర్యాపేట

బీజేపీ నేత సంకినేని వెంకటేశ్వరరావు ఒక రాజకీయ వ్యభిచారి,బ్రోకర్ అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి ఆరోపించారు.శుక్రవారం స్థానిక తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.నియోజకవర్గవ్యాప్తంగా 43 రోజులు, సుమారు 525 కిలోమీటర్లు గ్రామ గ్రామాన హాత్ సే హాత్ జోడో అభియాన్ పాదయాత్ర కార్యక్రమం చేపట్టి,ముగింపు సభను సూర్యాపేటలో నిర్వహించడం జరిగిందన్నారు.పాదయాత్రకు వచ్చిన ప్రజాదరణ చూసి ఓర్వలేకనే సంకినేని మతిభ్రమించి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు.పాదయాత్ర ముగింపు సభలో నియోజకవర్గంలోని అధికార బీఆర్‌ఎస్ పార్టీ అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తే బీజేపీ నేత సంకినేనికు ఉలుకు ఎందుకని ప్రశ్నించారు.ఎన్నికల సమయంలో ప్యాకేజీలకు అమ్ముడుపోయి పక్క పార్టీలకు పరోక్షంగా సహకరించడం ఆయనకు మొదటి నుంచి అలవాటేనని సంకినేనిపై మండిపడ్డారు.అధికార పార్టీని ప్రశ్నించడం వదిలేసి ప్రతిపక్ష కాంగ్రెస్‌పై సంకినేని విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు.రాజకీయంగా జన్మనిచ్చిన ఆకారపు సుదర్శన్, దామోదర్‌రెడ్డి లేక్ పంగనామాలు పెట్టిన ఘనుడు సంకినేని అని ఆరోపించారు.సూర్యాపేటలో మరో కుశలవరెడ్డి అవతారం ఎత్తాడని విమర్శించారు. నియోజకవర్గంలో స్థానికుడినైన తాను సర్పంచ్ స్థాయి నుంచి కష్టపడి నియోజకవర్గంలో కార్యకర్తలకు అండగా నిలబడి నేడు ఈ స్థాయికి ఎదిగానని పేర్కొన్నారు.తాను ఎవరికో అమ్ముడుపోయానని తనపై ఆరోపణలు చేసిన సంకినేనికి సవాల్ చేస్తున్నానని దమ్ముంటే శనివారం ఉదయం దండు మైసమ్మ దగ్గరకు రావలని మైసమ్మ సాక్షిగా ప్రమాణం చేద్దాం...సవాల్‌కు సిద్ధమా అని ఆయన ప్రశ్నించారు.2014 ఎన్నికల్లో మిత్ర ధర్మాన్ని విస్మరించి ప్యాకేజీ డబ్బుతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసింది నిజం కాదా అని ఆయన ధ్వజమెత్తారు.2018 ఎన్నికల్లో కుల ప్రీతితో 100 కోట్ల ఒప్పందం కుదుర్చుకొని, సూర్యాపేట నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికల్లో పోటీ చేసి జగదీశ్‌రెడ్డికి లాభం చేకూర్చింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు.ఈ సమావేశంలో నాయకులు షఫీఉల్లా, గోదాల రంగారెడ్డి, సైదిరెడ్డి, గట్టు శ్రీను,జానకిరాములు,చొక్కయ్యగౌడ్, ఎడ్ల వీరమల్లు యాదవ్,ఫరూక్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



మూడేండ్లలో రూ.3.5 వేల కోట్ల అభివృద్ధి

నవతెలంగాణ-గరిడేపల్లి

మూడేండ్లలో రూ.3.5 వేల కోట్లతో హామీ ఇచ్చిన ప్రతి పనిని, హామీలు ఇవ్వని పనులతో నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నామని ఎమ్మెల్యే శానంపుడి సైదిరెడ్డి అన్నారు.మండలపరిధిలోని కీతవారిగుడెం గ్రామంలో శుక్రవారం జరిగిన బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో భార్యతో కలిసి మాట్లాడారు.బీఆర్‌ఎస్ హయాంలో అన్ని వర్గాలకు అభివృద్ధి జరిగిందన్నారు.నియోజకవర్గంలో అభివృద్ధిని, సంక్షేమాన్ని పరుగులు పెట్టించి పనిచేస్తున్నామని ప్రజలను ఓట్లు అడిగే అర్హత మాకే ఉంటుందని తెలిపారు.గతంలో 60, 70 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ విధానాలే క్రూరంగా ఉంటాయన్నారు.అభివృద్ధి చేస్తే ప్రజలు పైకి వస్తారని అప్పుడు ప్రజలు నాయకుల దగ్గరకి రారన్నారు.ఎప్పుడు ప్రజల మధ్య గొడవలు పెట్టి పబ్బం గడుపుకున్నారని, ప్రజలను వర్గాలుగా చేసి ఆడుకున్నారని విమర్శించారు. అడుగడుగున్నా కాంగ్రెస్ మూకలు అభివృద్ధిని అడ్డుకుంటున్నా ఏనాడూ వెనక్కు తగ్గలేదని గుర్తుచేశారు.అంతకుముందు గ్రామ కూడలిలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు భోజన సౌకర్యం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని బాపూజీ గ్రంథాలయం వివిధ కాంపిటీషన్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులకు బీఎస్పీ ఈసీ సభ్యులు పిల్లుట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నాయకులు నూకల గోపాలస్వామి,గుంటి రవి, చింతలమహేశ్, బండి వెంకటేశ్, నలమాద హరీశ్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళన బలగమే హ్యాట్రిక్ విజయం

- **ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్**

నవతెలంగాణ-నూతనకల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు ఆత్మీయ సమ్మేళన బలగమే మూడవసారి గెలువనుకు నాంది పలుకుతాయని తుంగతుర్తి శాసనసభ సభ్యులు గాదరికిషోర్‌కుమార్ అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలోని సాయిరాం ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర అభివృద్ధి కోసం ఏర్పడిన బీఆర్‌ఎస్ 8 సంవత్సరాలుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన అనంతరం దేశాభివృద్ధి కోసం బీఆర్‌ఎస్ ఏర్పడిందన్నారు.కేసీఆర్ రానున్న రోజులలో అభివృద్ధి కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టనున్నారని తెలిపారు.గత పాలకులకాలంలో ఎడారిగా మారిన తుంగతుర్తి నియోజకవర్గం హత్యలతో రక్తం పారిన ఈ ప్రాంతంలో గోదావరి జలాలతో సస్యశ్యామలమై పంటలు పండుతున్నాయన్నారు.తమ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు, రైతుబీమా, ఆసరా పింఛన్, వంటి అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు రానున్న ఎన్నికలలో బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి డైరెక్టర్ ఒంటెద్దు నర్సింహారెడ్డి, భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్పీటీపీ కందాల దామోదర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ కనకటి వెంకన్న, మండలఅధ్యక్షుడు మున్న మల్లయ్యయాదవ్, మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలుగౌడ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు చూడిలింగారెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమామల్లారెడ్డి, వైస్ఎంపీపీ జక్కిపరమేష్, గార్లుల రజిత లింగరాజు, సీనియర్ నాయకులు గాజుల తిరుమలరావు, తాడూరి లింగయ్య, మోహన్‌రావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్

మార్కెట్ కమిటీచైర్‌పర్సన్‌కు సన్మానం



నవతెలంగాణ-హుజూర్‌నగర్

మున్సిపల్ మాజీ చైర్మెన్ దొంతగాని శ్రీనివాస్ తల్లి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ దొంతగాని లక్ష్మమ్మను శుక్రవారం ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా దొంతగాని శ్రీనివాస్ మాట్లాడుతూ మార్కెట్ పరిధిలోని రైతులకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా చూడాలని మార్కెట్ పరిధిలో ఉన్న రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.రైతులు పండించిన ధాన్యాన్ని విలువ చేసుకోవడానికి నూతన గోదాముల నిర్మాణం చేపట్టాలన్నారు.పట్టణ ప్రజలందరి ఆదరాభిమానాలతో చూరగొన్న మాజీ మున్సిపల్ చైర్మెన్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా సన్మానించి మున్ముందు ఉన్నత పదవులు చేపట్టాలని ఆశీర్వదించారు.మున్సిపల్‌చైర్‌పర్సన్ లక్ష్మమ్మ మాట్లాడుతూ తమ మార్కెట్ పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఆకుల రాము, రాచకొండ వెంకటేశ్వర్లు, రాగి రామాచారి, రాజశేఖర్ ,వేముల శ్రీనివాస్, వట్టికూటి శ్రీకాంత్, చామర్తి నాగాచారి, కల్లూరి జగదీష్, పిన్నెల్లి కోటేశ్వరరావు, ఇందిరాలరాంబాబు, వెంకటేశ్వర్లు, సాయి తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మున్సిపాలిటీపరిధిలోని విద్యా నగర్‌కు చెందిన దాసోజు రమణాచారి రెండు నెలల కింద అనారోగ్యంతో మరణించగా పేద కుటుంబం కారణంగా వారిద్దరి పిల్లల ఉన్నత విద్యా ఖర్చులు భారంగా పరిణమించడంతో లయన్స్ క్లబ్‌ఆఫ్ నేరేడుచర్ల వారు స్పందించి శుక్రవారం రూ.50 వేలు అందించారు.దీని కోసం లయన్స్ క్లబ్ పూర్వాధ్యక్షులు పోరెడ్డి శ్రీరాంరెడ్డి రూ.40వేలు, క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ బట్టు మధు రూ.10,000లను అందించారు.ఈ సందర్భంగా పోరెడ్డి శ్రీరాంరెడ్డి మాట్లాడుతూ కుటుంబంలో తల్లిదండ్రులిద్దరూ కొద్దికాలం తేడాతో కోల్పోవడం బాధాకరమని, పేదరికం వారి పిల్లల చదువులకు ఆటంకం కాకూడదని,వారిద్దరి పిల్లల చదువుల కోసం లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల చేయూతను అందిస్తుందన్నారు. తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. విద్యార్థులు ఈ ఆర్థికసహకారాన్ని సద్వినియోగ పర్చుకుని పట్టుదలతో చదువుతూ భావి జీవితానికి చక్కని మార్గం ఏర్పర్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు యడవెల్లి సత్యనారాయణరెడ్డి, చార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాంరెడ్డి,ప్రధాన కార్యదర్శి చల్లాప్రభాకర్‌రెడ్డి, కోశాధికారి జిలకర రామస్వామి,డైరెక్టర్లు కర్రి సూర్యనారాయణరెడ్డి, లింగబోయిన రామకృష్ణ, సభ్యులు గంట రంగారెడ్డి, ఉప్పలలక్ష్మారెడ్డి, చిత్రం విశ్వనాద్, కీత కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



'గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి'



నవతెలంగాణ-మునగాల

నియోజవకర్గంలోని అన్ని గ్రామపంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని నర్సింహాపురం, కోదండరాపురం గ్రామాలలో 40లక్షల రూపాయలతో నూతనం నిర్మించే గ్రామపంచాయతీ భవనాలకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతే రోడ్లకు మహర్దశ వచ్చిందన్నారు.బీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రతి పల్లెపల్లెకు రోడ్లు రావడమే కాకుండా ప్రతి గ్రామంలోనూ అంతర్గత రోడ్లు కూడా వచ్చాయని గుర్తు చేశారు.ఉమ్మడి రాష్ట్రంలో పాలకుల చేతుల్లో నిరాదరణ, నిర్లక్ష్యా నికి గురైన అనేక గ్రామాలు బీఆర్‌ఎస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎలకా బిందు నరేందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు తోగరు రమేష్, సర్పంచ్ కారంగుల నాగమణి సైదులు, దేవరకొండ రమేష్, వెంకటేశ్వర్లు, ఆకుపాముల సింగిల్ విండో చైర్మెన్ వల్లపురెడ్డి రామిరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు కనుమర్లపూడి శ్రీనివాసరావు, సత్యనారాయణ, బొమ్మ చిన్నవెంకన్న, సుంకికృష్ణారెడ్డి, నాగేంద్రబాబు, రాంబాబు పాల్గొన్నారు.

పేపర్ లీకేజీలో భాగస్వామ్యమైన సంజయ్‌ను శిక్షించాలి

నవతెలంగాణ-మోతె

తెలంగాణ రాష్ట్రంలో పేపర్ లీకేజీ వ్యవహారంలో భాగస్వామ్యం వహించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ను కఠినంగా శిక్షించి పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు.శుక్రవారం మండలపరిధిలోని ఇవాళపురం గ్రామంలో నిర్వహించిన గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో ఎంతో కష్టపడి కుటుంబాలకు దూరంగా ఉండి ఉన్నంత ఉద్యోగం చేయాలన్న తపనతో అనేకమంది నిరుద్యోగులు శిక్షణాకేంద్రాలకు వెళ్లి ప్రభుత్వ ఉద్యోగాల కోసం పరీక్షలు రాసిన తర్వాత పేపర్ లీకేజీ వ్యవహారం బయటకు రావడం దారుణమన్నారు.వెంటనే బండి సంజయ్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి ముల్కూరు గోపాల్‌రెడ్డి,మండల కమిటీ సభ్యులు జీఎస్ నాగమల్లయ్య, ఎం.సాగర్‌రెడ్డి,మణెమ్మ, శ్వేత, వెంకన్న, వెంకటరెడ్డి పాల్గొన్నారు.



వాహనదారులు పోలీసులకు సహకరించాలి

- **ఎస్పీ రాజేంద్రప్రసాద్**

నవతెలంగాణ-కోదాడరూరల్

వాహనదారులు పోలీసులకు సహకరించాలని ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలపరిధిలోని రామాపురం క్రాస్‌రోడ్డు ఆంధ్రా-తెలంగాణ రాష్ట్ర సరిహద్దు పోలీసులు నిర్వహిస్తున్న తనిఖీలను ఆయన పరిశీలించారు.ఆంధ్రా-తెలంగాణ సరిహద్దు కావడంతో సిబ్బంది తనిఖీలలో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం కోదాడ రూరల్ పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ తనిఖీ చేశారు.తనిఖీలలో భాగంగా సిబ్బంది కవాత్‌ను పరిశీలించారు.అనంతరం స్టేషన్‌లో పలు రికార్డులను ఆయన తనిఖీ చేశారు.అత్యవసర పరిస్థితుల్లో పోలీసు అత్యంత వేగంగా స్పందించి బాధితులకు భరోసా ధైర్యం కల్పించాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. సామాజిక భద్రతలో భాగంగా ప్రజలను పోలీసు పనిలో భాగస్వామ్యం చేయాలని కమ్యూనిటీ కార్యక్రమాల ద్వారా నిత్యం పోలీస్ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.సీసీటీవీ కెమెరాలు ప్రాధాన్యతను అవగాహన కల్పించాలని తెలిపారు.పట్టణ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఆయన వెంట డీఎస్పీ వెంకటేశ్వరరెడ్డి, స్పెషల్ బ్రాంచ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ నర్సింహ, రూరల్ సీఐ ప్రసాద్, పట్టణ ఇన్‌స్పెక్టర్ శివశంకర్, ఎస్సైసాయి ప్రశాంత్, సిబ్బంది పాల్గొన్నారు.



సూర్యాపేటకు వృత్తి నైపుణ్యం కేంద్రం మంజూరు

- **రూ.10 కోట్లు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం**
- **ఇకపై సూర్యాపేటలోనే న్యాక్**
- **చొరవ చూపిన మంత్రి జగదీశ్‌రెడ్డి**

నవతెలంగాణ-సూర్యాపేట

స్కిల్ ట్రైనింగ్ కేంద్రంలో సివిల్ ఇంజినీరింగ్ పట్టభద్రులతో పాటు నిర్మాణరంగంలో ప్రతి ఒక్కరికీ వృత్తి నైపుణ్యం కోసం హైదరాబాద్‌లో ఉన్న న్యాక్ (నిర్మాణ రంగంలో మెళకువలో జాతీయ శిక్షణా కేంద్రం)వరకు వెళ్లే అవసరం లేకుండానే సూర్యాపేటలో వృత్తి నైపుణ్యం కేంద్రాన్ని ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అభ్యర్థన మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్ సూర్యాపేటకు వృత్తి నైపుణ్యం కేంద్రాన్ని మంజూరు చేస్తూ జీఓ జారీ చేశారు.ఈ మేరకు రూ.10 కోట్లు విడుదల చేశారు.తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ తోడ్పాటుతో సూర్యాపేటను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసిన మంత్రి జగదీష్‌రెడ్డి అధినేత అండతో మెడికల్ కళాశాల, సమీకృత మార్కెట్ సముదాయాలు, సమీకృత కలెక్టర్ కార్యాలయంతో పాటు సూర్యాపేట జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన విషయం విధితమే.ఒక వైపు ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధిని సాధిస్తూనే జిల్లాగా రూపాంతరం చెందిన సూర్యాపేటను అభివృద్ధిలో రోల్ మోడల్ గా మార్చేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న విషయం విధితమే.ఈ క్రమంలోనే సివిల్ ఇంజినీరింగ్‌లో పట్టభద్రులైన వారితో పాటు నిర్మాణరంగంలో ఉన్న యువత శిక్షణ కోసం హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో ఉన్న న్యాక్ (నిర్మాణరంగంలో మెళకువలలో శిక్షణా కేంద్రం)దాకా వెళ్లకుండా సూర్యాపేటలో ఏర్పాటు చేయడం సివిల్ ఇంజినీరింగ్ పట్టభద్రులకు,నిర్మాణ రంగంలో ఉన్న వారికి ఊరట కలిగించే అంశం.ఈ అంశం పై ప్రత్యేక శ్రద్ధ చూపించి ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఒప్పించి వృత్తి నైపుణ్యం కేంద్రాన్ని మంజూరు చేయడమే కాకుండా అందుకు అవసరమైన రూ.10 కోట్ల నిధులను మంత్రి జగదీశ్‌రెడ్డి మంజూరు చేయించడాన్ని సివిల్ ఇంజినీరింగ్ పట్టభద్రులు,నిర్మాణ రంగంలో ఉన్న వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నేడు ప్రధాని మోడీ పర్యటనకు వ్యతిరేకంగా జిల్లావ్యాప్త నిరసనలు

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి**

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణకు వివిధ సందర్భాల్లో చేసిన వాగ్దానాలు, రాష్ట్ర విభజనచట్టం ప్రకారం దక్కాల్సిన హక్కులు, వాటాలను కేంద్ర ప్రభుత్వం నిరాకరిస్తూ, నిర్లక్ష్యం చేస్తూ, వివక్షను ప్రదర్శిస్తూ తీవ్ర అన్యాయం చేస్తున్నదని అందుకే ఈనెల 8న తెలంగాణ రాష్ట్రానికి ప్రధాని మోడీ రాకను వ్యతిరేకిస్తూ జిల్లావ్యాప్తంగా అన్ని మండల, పట్టణ కేంద్రాల్లో నిరసన తెలియజేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.సింగరేణి లాంటి సంస్థలను పూర్తిగా ప్రయివేటీకరించడానికి పూనుకుంటున్నదని తాజాగా సింగరేణిలో మరోసారి బొగ్గుగనుల వేలానికి కేంద్రం నిర్ణయం తీసుకున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలన్నింటినీ ఒక్కొక్కటిగా ప్రయివేటు కార్పొరేట్‌శక్తులకు కట్టబెట్టేందుకు కుట్రపన్నుతున్నదని విమర్శించారు. బయ్యారం ఉక్కు, గిరిజన, హార్టికల్చర్ యూనివర్సిటీలు, ఎన్‌టీపీసీ విద్యుత్ కేంద్రం, ఖాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ ఊసే ఎత్తడం లేదని విమర్శించారు.యూపీఏ హయంలో మంజూరైన ఐటీఐఆర్‌ను రద్దుచేసిందని, కృష్ణా నదీజలాల పంపిణీ పంచాయతీపై రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు ఏర్పాటుచేసి రెండు నదులను తన పరిధిలోకి కేంద్ర ప్రభుత్వ%శీ% లాక్కుందని పేర్కొన్నారు.. గిరిజన, వెనకబడిన ప్రాంతాల అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈ నెల 8న తెలంగాణ రాకను వ్యతిరేకిస్తూ జిల్లావ్యాప్తంగా నిరసనలు తెలియజేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ పిలుపునిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

మునగాలలో చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-మునగాల

వేసవికాలంలో చలివేంద్రకేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని మునగాల సర్పంచ్ చింతకాయల ఉపేందర్ అన్నారు.శుక్రవారం సేవా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మునగాల ఎస్ఐ లోకేష్‌తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల దాహార్తి తీర్చేందుకు ఈసెంటర్లు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. ప్రయాణికులు ఈ చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.చలివేంద్ర కేంద్రం ఏర్పాటుకు ముందుకొచ్చిన సందీప్ జ్యూవెలర్స్ వారికి ప్రత్యేకంగా అభినందించారు.



మహారాజశ్రీ సీనియర్‌య సివిల్ జడ్జి గారి కోర్టు యందు మిర్యాలగూడ
I.A.NO.29 OF 2021
IN
O.S.NO.26 OF 2014

మధ్యన:
ధీరవత్ లక్ష్మీ మరియు ఇంకొకరు .....దరఖాస్తుదారులు/వాదులు
మరియు
కొల పాపయ్య మరియు ఇతరులు .....ప్రతివాదులు/ప్రతివాదులు

To,
R-16. మాలోతు సరోజ భర్త: నారాయణ, వయస్సు:38 సంవత్సరాలు, వృత్తి: ప్రభుత్వ ఉద్యోగం, నివాసం: కృష్ణ కాలనీ, మిర్యాలగూడ పట్టణం మరియు మండలం, నల్లగొండ జిల్లా.

ఇందుమూలముగా పై ప్రతివాదికి తెలియజేయునది ఏమనగా! పై దరఖాస్తుదారులు/వాదులు పై కోర్టు వారి ఎదుట మీ తండ్రి గారి పై మరియు ఇతరులపై ఇన్‌జంక్షన్ దావా వేసియున్నారు. ఇట్టి దావాలో ప్రతివాది అయిన మీ తండ్రి ధీరవత్ సక్ర గారు మరణించినందున వారి వారసురాలు అయిన మిమ్ములను ప్రతివాదులుగా పై దావాలో రికార్డు యందు తీసుకొనిరావడం కొరకు పై కోర్టువారి ఎదుట పిటిషన్ దాఖలు చేసియున్నారు. ఇట్టి పిటిషన్ యందు పై కోర్టు ద్వారా మీకు పలుమార్లు నోటీసులు పంపినప్పటికి మీకు ముట్టనందున కోర్టువారి అనుమతితో ఇట్టి ప్రకటన జారీ చేయనైనది. కావున ఇట్టి ప్రకటనను కోర్టు నోటీసుగా భావించి పై ప్రతివాది/ప్రతివాది ది.12.04.2023 నాడు ఉదయం గం.10.30 ని॥లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనగలరు. లేని పక్షంలో కోర్టువారు మీకు పరోక్షముగా తీర్మాణించెదరు.

(కోర్టువారి అనుమతితో)
ఇట్లు
కంభం శ్రీనివాసరెడ్డి
మారం కిరణ్ కుమార్‌రెడ్డి
కాశీమళ్ళ విక్టర్ సుధీర్
అడ్వకేట్స్, మిర్యాలగూడ.
సెల్: 9849482677, 9885771369.
తేది:07.04.2023
మిర్యాలగూడ.

శ్రీయుత సీనియర్ సివిల్ జడ్జి కోర్టు మిర్యాలగూడ
ఓ.యస్.నెం.177 ఆఫ్ 2019

Between:
కామెర్ల జానయ్య .....వాది
మరియు
శిరగమళ్ళ లలిత చనిపోయినందున వారసులు .....ప్రతివాదులు

టూ,
శిరగమళ్ళ లలిత చనిపోయినందున వారసులు
1. శిరగమళ్ళ స్వాతి తండ్రి:మురళి, వయస్సు: 21 సం॥లు
2. శిరగమళ్ళ స్వామి తండ్రి: మురళి,వయస్సు: 19 సం॥లు
3. శిరగమళ్ళ సరస్వతి తండ్రి: మురళి, వయస్సు: 17 సం॥లు

మూడవ వారు మైనర్ అయినందున రిప్రజంటెడ్ బై శిరగమళ్ళ స్వాతి

అందరి నివాసం కేశరాజుపల్లి గ్రామం, తిప్పర్తి మండలం, నల్లగొండ జిల్లా.

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా పైన పేర్కొనబడిన వాది తన బాకీ రాబట్టుకొనుటకై పై కోర్టువారి ఎదుట Suit For Recovery of Money దావా వేసినారు. పలుమార్లు నోటీసులు పంపినా తామీలు కావటం లేదు. మీ హాజరు నిమిత్తం తేది:17.04.2023 వాయిదా కలదు. ఆ రోజు పై కోర్టువారి ఎదుట ఉదయం 10.30 ని॥లకు హాజరుకాగలరు.లేని యెడల మీ పరోక్షంగా తీర్మానించబడును.

(కోర్టువారి అనుమతితో)
సిహెచ్.రఘురామారావు
ఇంటి.నెం.28-729, విద్యానగర్,
మిర్యాలగూడ, నల్లగొండ జిల్లా.
సెల్: 9440480362.

పట్టాదారు పాసుపుస్తకం పోయినది

పానగంటి శకుంతలాదేవి భర్త: జగన్నాథరావు, గ్రామం: బండపాలెం, మం॥ కేతేపల్లి, నల్లగొండ జిల్లా. నా యొక్క పట్టాదారు పాసుపుస్తకం నెం.T28130080539 గలది నకిరేకల్ నుండి బండపాలెంకు వెళ్తుండగా మార్గమధ్యలో ఎక్కడో పోయినది. దొరికినవారు సెల్:9989707709కు తెలియజేయగలరు.

కొనసాగుతున్న మండల దీక్ష

నవతెలంగాణ - రాజాపేట

మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం వెంటనే గెజిట్ చేయాలని కోరుతూ గ్రామస్తులు చేపట్టిన చేస్తున్న రిలే నిరాహార దీక్ష శుక్రవారం 241 వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకి చల్లూరి చిన్నపోచయ్య, శ్యామలభాస్కర్, కలకుంట్లకొమురయ్య, గోళికిరణ్, బొమ్మనరేష్, బల్లనరహరి కటకంనగేష్, గోట్టిపాములశ్రీనివాస్ , కటకంగణేష్, గుర్రంసిద్ధిరాములు, గొర్రెంకల సత్తయ్య ,కుందనపల్లిరాజు, లెల్లెపటిపాపిరెడ్డి మద్దతు తెలిపారు. .ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్, ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్, ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్, మాజీ సర్పంచ్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు సంపూర్ణ ఆరోగ్య పరీక్షలు

నవతెలంగాణ- రామన్నపేట

మండలంలోని కక్కిరేణి గ్రామంలో శుక్రవారం సీఎస్‌సీ సెంటర్ ద్వారా లేబర్ కార్డు కలిగిన ప్రతి వ్యక్తికీ సంపూర్ణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్-సీ హెల్త్ కేర్ లోడంగి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రక్త మూత్ర బీపీ షుగర్ కన్ను, చెవి, ఊపిరితిత్తులకు సంబంధించిన అన్ని పరీక్షలు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వేముల సైదులు, సీ యస్ సి సుభాష్ చంద్రబోస్, ఎస్ ఎ సి కన్వీనర్ మెట్టు మధు, గుండాల మల్లేష్, మహేష్, నరేందర్, అంజి సత్యనారాయణ, పాపయ్య నాగమణి కవిత, మౌనిక, ధనమ్మ, రజిని, సునీత, మాధురి, వనిత తదితరులు పాల్గొన్నారు.

దళితబంధుతో ఆర్థికాభివృద్ధి

- ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ బండ ప్రకాశ్



నవతెలంగాణ- భువనగిరిరూరల్

దళితుల సాధికారత కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన దళిత బంధు పథకం ద్వారా దళిత కుటుంబాలు ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నాయని, సంతోషంగా ఉన్నాయని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ బండ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన జిల్లాలో దళిత బంధు పథకం ద్వారా లబ్ధి పొందుతున్న వారిని స్వయంగా కలిసి వారు చేస్తున్న వ్యాపార వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాజపేట మండలం లక్ష్మక్కపల్లి గ్రామానికి చెందిన కేశాపురం సౌందర్య పది లక్షలతో కొలనుపాకలో ఏర్పాటు చేసుకున్న మూడు యూనిట్లు కాంక్రీట్ మిల్లర్, ఆటో ట్రాలీ, టైలర్ షాపులను వారు పరిశీలించారు. తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన బత్తుల ఉపేంద్ర భువనగిరి పట్టణంలో నెలకొల్పిన సబ్ డీలర్ షాపు, ఫ్రాంచెస్ ఏజెన్సీ షాపులను పరిశీలించారు. వారి బిల్లులను పరిశీలించారు. నెలవారి టర్నోవర్ 25 నుండి 30 లక్షలతో ఉండి నలుగురికి పనికల్పించడం పట్ల సంతృప్తి చెంది శాలువాతో లబ్దిదారుని సన్మానించినారు.వలిగొండ మండలం కెరుచుపల్లి గ్రామానికి చెందిన బోడ మమత భువనరి పట్టణం హౌసింగ్ బోర్డులో ఏర్పాటు చేసిన కిరాణా షాపును చూశారు.రామన్నపేట మండలం కుంకుడుపాముల గ్రామానికి చెందిన పులిగిల్ల సైదులు చిట్యాలలో ఏర్పాటు చేసిన ఫుట్ వేర్ షాపును పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మెన్ దళిత బంధు లబ్దిదారులను సన్మానించి మాట్లాడుతూ దళితుల జీవితాలలో ఆర్థిక వెలుగులు నింపాలని, వారు ఉన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర ముఖ్యమంత్రి దళిత బంధు పథకం ప్రవేశపెట్టారన్నారు. ఈ పథకం ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటివరకు లబ్ది పొందిన దళిత కుటుంబాలు ఆర్థికంగా ముందంజలో ఉన్నాయని, ఈరోజు డ్రైవరుగా ఉన్నవాళ్లు ఓనర్లు అయ్యారని, బట్టల షాపులో పనిచేసే వారు బట్టల షాప్ సొంతంగా పెట్టుకున్నారని తెలిపారు.ఇప్పుడు తాము సొంతంగా షాపులకు యజమానులయ్యామని, సంతోషంగా ఉన్నామని లబ్ధిదారులు చెబుతున్నారని, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పేరు చిరస్థాయిగా ఉండేలా దళిత బంధు పథకం ద్వారా దళితులంతా ఆర్థిక అభివృద్ధితో, స్వయం సాధికారతతో వెలుగొందాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జినుకుల శ్యాంసుందర్, సంబంధిత గ్రామాల పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

పెండింగ్ ప్రాజెక్టుల కోసం సీపీఐ పాదయాత్ర



నవతెలంగాణ-చౌటుప్పల్

ఈ నెల 18 నుండి మే 5 వరకు సీపీఐ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గవ్యాప్తంగా జిల్లాలోని పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల సాధన కోసం పాదయాత్ర నిర్వహిస్తున్నామని సీపీఐ మునుగోడు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ నెల్లికంటి సత్యం తెలిపారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో ఆ పార్టీ మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడారు. కృష్ణా జలాల పంపిణీలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ వాటా తేల్చకుండా మన ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. కృష్ణా పరివాహక ప్రాంతం 65శాతానికి పైగా తెలంగాణలో ఉండగా 37శాతం మాత్రమే కృష్ణా జలాల వాటా ఉండడం బాధాకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుచేయడంలో విఫలం చెందిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను పాదయాత్ర ద్వారా ప్రజలకు వివరిస్తామని తెలిపారు. ఈ నెల 18న చౌటుప్పల్‌లో ప్రారంభమై మే 5న చండూరులో ముగింపు బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ పాదయాత్రలో ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కుర్మిద్దె శ్రీనివాస్, సీపీఐ మండలకార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, నాయకులు ఎస్ఎ.రహమాన్, వీరస్వామి, ఉడుత రామలింగం, పిల్లి శంకర్, బద్దుల సుధాకర్, కొండూరు వెంకన్న, టంగుటూరి రాములు, నర్సింహా, బిక్షపతి, అంజయ్య, కౌసల్య, యాదయ్య, పాండు, భాస్కర్, కృష్ణ పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యం వస్తే ఇండ్లు వస్తాయి

- బీర్ల అయిలయ్య



నవతెలంగాణ -తుర్కపల్లి

ఇందిరమ్మ రాజ్యమొస్తే మళ్లీ ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల అయిలయ్య అన్నార్సు శుక్రవారం మండలంలోని దయ్యం బండ, మంచిరోని మామిల్లు, ముల్కలపల్లి,జైతురం తండా,గ్రామల వరకు హాత్‌సే హాత్ జోడో కొనసాగి.ఈ సందర్భంగా ప్రతి గడపకూ వెళ్లి రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చుకోవాలని కోరారు .కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 500 కేగ్యాస్ అందిస్తామని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మా ఫౌండేషన్ ద్వారా వాటర్ క్యాన్లు అందజేస్తామని తెలిపారు.ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో .రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి ,మండల అధ్యక్షుడు దానవత్ శంకర్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు అయినాల చైతన్య, సర్పంచులు బిచ్చు నాయక్ ,బాబు నాయక్, ఎంపీటీసీలు మోహన్ బాబు నాయక్ ,ప్రత్తిపాడు రాజేష్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్ రెడ్డి, మండల స్థాయి నాయకులు వివిధ మండలాల, నాయకులు ,వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు జ్ఞానేశ్వర్‌ను కలిసిన నాయకులు

నవతెలంగాణ -ఆలేరుటౌన్



టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ని శుక్రవారం హైదరాబాదులోని పార్టీ కార్యాలయం ఆవరణలో ,ఆలేరు నియోజకవర్గం లోని నియోజకవర్గస్థాయి ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్టీఆర్ ట్రస్ట్ భవనంలో నిర్వహించిన సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ పార్టీ పునర్నిర్మాణానికి ప్రతీ కార్యకర్త కృత నిశ్చయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మల్రెడ్డి సాంబిరెడ్డి, నియోజకవర్గ నాయకులు నరసింహులు, పట్టణ అధ్యక్షులు రాచర్ల నర్సింహులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ మల్లేశంకు ఘన సన్మానం

నవతెలంగాణ -ఆలేరుటౌన్

తెలంగాణ కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ ఏగే మల్లేశంను ఆలేరు పట్టణ కురుమ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.శాలువాతో ఘనంగా సన్మానించారు. జనగామ జిల్లా తరిగొప్పుల మండలం సోలిపురం గ్రామంలో ఇటీవల 45 ఎకరాల వివాదంలో కురుమల మీద దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా, కురుమలకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట జెడ్పీటీసీ తోటకూర అనురాధ, పిఎసిఎస్ డైరెక్టర్ నరసింహులు, కురుమ సంఘం జిల్లా నాయకులు కాదూరి అచ్చయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ జూకంటి శంకర్, ఆలేరు పట్టణ నాయకులు జూకంటి ఉప్పలయ్య, పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్ కురుమ సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

నవతెలంగాణ -వలిగొండరూరల్

మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన దేవరపల్లి ప్రణయ్ రెడ్డికి భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 24 వేల రూపాయల చెక్కును సర్పంచ్ కొమురెల్లి సరితా సంజీవరెడ్డి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి బీద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు కునపురి శ్రీశైలం, దంతూరి నరేష్ కుమార్, దంతూరి యాదయ్య, దేవరపల్లి భూపాల్ రెడ్డి, కాటం గణేష్, అప్పిడి వెంకట్ రెడ్డి, దంతూరి పరమేష్, బాలగోని సత్తయ్య, కందుల బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉభయ కమ్యూనిస్టు పార్టీల రాష్ట్ర సమావేశాన్ని జయప్రదం చేయాలి

- సీపీఐ(ఎం) ,సీపీఐ జిల్లా కార్యదర్శులు ఎండి.జహంగీర్,గోద శ్రీరాములు,

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

ఈ నెల 9న హైదరాబాద్లో జరిగే సీపీఐ(ఎం), సీపీఐ రాష్ట్ర సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శులు ఎండి జహంగీర్, గోదా శ్రీరాములు కోరారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఉభయ పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశ రాష్ట్ర రాజకీయాల్లో వస్తున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో జరిగే ఉద్యమాలకు పరస్పర సహకారం అందుకొని పనిచేసేందుకు ఈ సమావేశం ఉపయోగపడుతుందన్నారు.ఈ సమావేశాలకు ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) అఖిలభారత కార్యదర్శి సీతారాం ఏచూరి, సీపీఐ అఖిల భారత కార్యదర్శి డి.రాజాతో పాటుగా ముఖ్య నాయకులు హాజరవుతారన్నారు. దేశంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మతోన్మాదంతో పాటుగా ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ లకు ధారాధత్తం చేస్తుంది అని విమర్శించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ టెన్త్ పేపర్ల విషయంలో పార్లమెంట్ సభ్యత్వం తొలగించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఉభయ పార్టీల కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని ప్రజా ఉద్యమాలను ఉధృతం చేసేందుకు ప్రజలను చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇరు పార్టీ ఉద్యమంలో ఐక్యంగా పనిచేసే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు



కొండమడుగు నరసింహ,బట్టుపల్లి అనురాధ ,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మంగ నర్సింహులు ,సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కళ్లెం కృష్ణ ,బండి జంగమ్మ ,సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బబ్బూరి పోశెట్టి , సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు పేరబోయిన మహేందర్, బబ్బూరి శ్రీధర్ గోరేటి రాములు ,కళ్లేపల్లి మహేందర్ మండల కార్యవర్గ సభ్యులు పేరబోయిన పెంటయ్య ,పట్టణ కార్యదర్శి గోపగాని రాజు ,పేరబోయిన బంగారు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం చేసిన అభివృద్ధి ప్రజలకు వివరించాలి

- భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

నవతెలంగాణ- భువనగిరిరూరల్



తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని హనుమాపురం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, మాట్లాడారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఓటరును కలవాలని వారి సమస్యలు బాధలు వినాలని చిన్న చిన్న సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని అన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలని అన్నారు, మీలో ఏమైనా వ్యక్తిగతంగా ఇబ్బందులు ఉంటే స్వయంగా నాకు చెప్పండి, కుటుంబ సభ్యులుగా అందరం కలిసి సమస్య పరిష్కరించుకుందాం, రానున్న ఎన్నికల్లో భువనగిరి మండలం నుండి అత్యధిక మెజారిటీ రావాలని కేసీఆర్ నాయకత్వంలో మనమంతా పని చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీచైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి. ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జి ఎమ్మెల్సీ యాదవరెడ్డి, జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ జడల అమరేందర్ గౌడ్, ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, నాయకులు బలుగురు మధుసూదన్ రెడ్డి, ర్యాకల శ్రీనివాస్, మండల అధ్యక్ష కార్యదర్శులు జనగాం పాండు, ఓం ప్రకాష్ గౌడ్, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కంచి మల్లయ్య, సర్పంచులు , ఎంపీటీసీలు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నిరుపేద ప్రజలకు వరంగా సీఎం రిలీఫ్ ఫండ్

నవతెలంగాణ -ఆలేరుటౌన్



నిరుపేద ప్రజలకు వరంగ సీఎం రిలీఫ్ ఫండ్ ఆపదకాలంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం అందిస్తుందని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ అన్నారు. శుక్రవారం పురపాలక సంఘంలో శుక్రవారం, ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా మంజూరైన చెక్కులను ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో లబ్దిదారులకు పంపిణీ చేశారు. తోట ఎల్లయ్య రూ.60 వేలు, ఎగ్గిడి సాయిరాం రూ.57,500 చింతకింద ఆంజనేయులు 37,500 షేక్ మతిన్ 27,500 కందుల శ్రీకాంత్ 19 వేలు, బండి అండాలు రూ.25 వేలు , చెక్కిళ్ల నవ్య రూ.60 వేలు , జట్ట శివప్రసాద్ రూ.30 వేలు , కూళ్ల చంద్రమౌళి రూ.60 వేల విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్, కౌన్సిలర్ రాయపురం నరసింహులు, బేతి రాములు, కందుల శ్రీకాంత్, కోఆప్షన్ సీస రాజేష్, జిల్లా గ్రంథాలయం డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, ఆర్టిఏ నెంబర్ పంతం కృష్ణ, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కుండే సంపత్, మాజీ సర్పంచ్ దాసి సంతోష్, పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్, జూకంటి ఉప్పలయ్య, పాషికంటి శ్రీనివాస్, దుడుక గణేష్, మెరుగు కృష్ణమూర్తి, బెదరకోట దుర్గేష్, బింగి రవి, ముదిగొండ శ్రీకాంత్, పూల శ్రవణ్, ఆలేటి బాలకిషన్ ,సరాభ సంతోష్, దెయ్యాల సంపత్, హేమెంధర్ , నారాయణ, సిద్ధులు, టింకు, బన్నీ, తదితరులు పాల్గొన్నారు.

రెండోవ రోజు మహనీయుల జయంతి ఉత్సవాలు

- ప్రారంభించిన ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారి కే.నవీన్

నవతెలంగాణ - భువనగిరి



మహనీయుల జయంతి ఉత్సవాలో భాగంగా రెండోవ రోజు శుక్రవారం అంబేద్కర్ విగ్రహం వద్ద సాయంత్రం ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారి కె.నవీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన అంబేద్కర్ ఆలోచన విధానాన్ని విద్యార్థులో చేతన్యం పెంచడం కోసం కళాశాల విద్యార్థులకు అంబేద్కర్ ఫొటో సెషన్స్‌ను చూపించారు. అంబేద్కర్ గారి ఆలోచన విధానం సంబంధించిన పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కోర్ కమిటీ సభ్యులు బట్టు రామచంద్రయ్య బర్రె జహంగీర్ బండారు రవివర్ధన్ బర్రె సుదర్శన్, కర్తల శ్రీనివాస్ ,ఈరవక నర్సింహ, కొండమడుగు నర్సింహ , ఇటుకల దేవేందర్ , రాములు సిర్పంగా శివలింగం, పడిగల ప్రదీప్ , బాణోత్ భాస్కర్ నాయక్ , దర్గాయి గణేష్, క్యాసాగళ్ల చందు ,రావుల రాజు , ఉప్పల నర్సయ్య ,చిలకమరి గణేష్ ,దర్గాయి నర్సింగరావు ,వాడపల్లి దాస్, కొల్లూరి హరీష్, ఎడమ ప్రవీణ్, కూతడి సురేష్ ,సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ హాస్టల్ వార్డెన్. శైలజ చంద్రకళ పాల్గొన్నారు.

మహనీయుల జయంతి వారోత్సవాల్లో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య

భువనగిరి : యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఈ నెల 5 నుండి 14 వరకు మహనీయుల జయంతి ఉత్సవాలు బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహిస్తున్న సందర్భంగా ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రపంచవ్యాప్తంగా మన్నలు పొందిందన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్ కౌన్సిలర్లు ఈరపాక నరసింహ పడిగెల రేణుక ప్రదీప్ బట్టు రామచంద్రయ్య కర్తాల శ్రీనివాస్ సిరిపంగ శివలింగం నాగారం అంజయ్య బర్రె సుదర్శన్ బండారు రవివర్ధన్ చల్లగురుగుల రఘుబాబు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ

- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ -ఆలేరురూరల్



రానున్న రోజుల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి అన్నారు .శుక్రవారం మండలంలోని కొల్లూరు గ్రామంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మకు మళ్లీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తెచ్చి సోని అమ్మకు గిఫ్టుగా ఇయ్యాలని కోరారు 2023 సంవత్సరంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీ నే అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి ,గ్రామ శాఖ అధ్యక్షురాలు దీప ,మాజీ సర్పంచ్ శంకరయ్య, మాజీ పాల సెంటర్ చైర్మన్ దశరథ ,నాయకులు రంగయ్య ,గణేష్ ,యాదగిరి ,వెంకటేష్ .బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

రక్త దానం

నవ తెలంగాణ- భువనగిరిరూరల్

ప్రముఖ సినీ నటుడు అల్లు అర్జున్ పుట్టినరోజు, ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక జిల్లా ఆసుపత్రిలో అల్లు అర్జున్ అభిమానులు రక్తదానం చేశారు. అనంతరం జిల్లా ఆసుపత్రి లో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా డైరెక్టర్ కొడారి వెంకటేష్ మాట్లాడుతూ యువతీ యువకులు రక్త దానం చేయడం సామాజిక బాధ్యత గా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి రెసిడెన్షియల్ మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్, బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్స్ సదానందం మహ్మద్ అలీ, కిరణ్ , బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రావుల రాజు, అల్లు అర్జున్ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షులు బండారి నవీన్, అభిమాన సంఘం నాయకులు ప్రవీణ్, సతీష్, ఉమేష్, చింటూ, సురేష్, వినయ్, సాయి, మహేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నూతన అధ్యక్షులకు సన్మానం

నవతెలంగాణ-చౌటుప్పల్



పట్టణకేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో శుక్రవారం కాంగ్రెస్‌పార్టీ బ్లాక్, మండల, మున్సిపాలిటీ అధ్యక్షులుగా ఎన్నికైన ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్‌లను ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం, మున్సిపాలిటీలో కాంగ్రెస్‌పార్టీని బలోపేతం చేస్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిక్క నర్సింహా, నాయకులు జీంద్రు అంజిరెడ్డి, ముప్పిడి సైదులుగౌడ్, గోపి సుధాకర్, నల్ల నర్సింహా, బత్తుల శ్రీహరి, ఎమ్ఎ.ఖయ్యుమ్, దోర్నాల శ్రీనివాస్, కేతరాజు అచ్చయ్య, భీమిడి ప్రదీప్, లగ్గోని వెంకటేశ్‌గౌడ్, రాచకొండ భార్గవ్, ఊదరి శ్రీనివాస్, తీగుళ్ల చంద్రయ్య, బోరెం వెంకట్‌రెడ్డి, ఎర్ర శంకర్, దొనకొండ కృష్ణ, సుర్వి రాజు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ -ఆలేరుటౌన్

అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర మహాసభలు 25,26,27, తేదీల్లో ఆలేరులో జరిగే సభ ను జయప్రదం చేయాలని కోరుతూ, మండల కేంద్రంలో శుక్రవారం సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడాల బిక్షపతి ,జిల్లా అధ్యక్షులు కళ్లెపు అడవయ్య, మామిడాల బాల మల్లేష్, ఈక్కిరి సహదేవ్, పంజల మురళి, ఎం సిద్దేశ్వర,. ఇ. శ్రీను, ఎలగందుల సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మెన్ త్వరగా కోలుకోవాలని పూజలు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

. ఆలేరు పురపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య ఆరోగ్యంగా త్వరగా కోలుకోవాలని కోరుతూ ఆలేరు పురపాలక సంఘంలోని, మున్సిపల్ సిబ్బంది శుక్రవారం నల్ల పోచమ్మ ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొక్కలు చెల్లించుకున్నారు. నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న వారిలోయేలుగుల శివ , రమేష్ , పరశురాములు, కొమ్మ మల్లేష్, ఎర్రవెల్లి మల్లేష్, జమ్మయ్య ,బీబీనగర్ మల్లేష్ తదితరులు ఉన్నారు.

చలమల్ల ఒంటెద్దు పోకడ మానుకో!

- విమర్శిస్తున్న సొంత పార్టీ కార్యకర్తలు

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం

కాంగ్రెస్ మండల అధ్యక్షుని ఎంపికలో పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తలను సంప్రదించకుండా చలమల కృష్ణారెడ్డి వ్యవహరిస్తూ ఒంటెద్దు పోకడలకు పోతున్నారని సొంత పార్టీ కార్యకర్తలు విమర్శిస్తున్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీకి నూతన మండల అధ్యక్షుని ఎంపిక చేయడంతో సొంత పార్టీ కార్యకర్తలు ఆరోపణలకు పూనుకున్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కొంతమంది ముఖ్య కార్యకర్తలు అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. చలమల కృష్ణారెడ్డి డమ్మీ ఇన్‌చార్జిగా అభివర్ణించారు. ఏకపక్షంగా మండల పార్టీ అధ్యక్షున్ని ప్రకటించడం చలమల కృష్ణారెడ్డి ఒంటెద్దు పోకడలకు నియంతృత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు పార్టీ శ్రేణులకు నష్టం కలిగిస్తూ కార్యకర్తల



మనోభావాలు దెబ్బసే విధంగా ఉన్నాయన్నారు.ఆరు నెలల క్రితం పార్టీలోకి వచ్చిన కృష్ణారెడ్డి తన సొంత నిర్ణయాలను అమలుపరచుకుంటూ 30 ఏండ్లుగా పార్టీని నమ్ముకుని ఉంటున్న సీనియర్ కు నష్టం కలిగిస్తూ రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నారని ఆరోపించారు.గ్రూపు రాజకీయాలు చేస్తూ పార్టీని విచ్ఛిన్నం చేస్తున్నారని ఆరోపించారు.కృష్ణారెడ్డికి భజన చేసే వారికే పదవులు కట్టబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుదీర్ఘంగా పార్టీలో పనిచేస్తున్న నాయకులను పార్టీకి దూరం చేస్తూ భజనపరులకే ప్రాతినిధ్యం ఇస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి చర్యలకు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతిఘటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ అధ్యక్షులు చిలివేరు కృష్ణ,సీనియర్ నాయకులు చిలుకూరి అంజయ్య,మందుల బాలకృష్ణ, మైలారం రాములు, చిలువేరు నరసింహ, అందే నరేష్ యాదవ్,బైకని నరేందర్ యాదవ్,బోయిని నరసింహ,రత్తుపల్లి యాదయ్య, గుండమల్ల మల్లేష్,మందుగుల దానయ్య,రాచకొండ రమేష్,రాసమళ్ల వెంకటయ్య,చేక్కవిజేయ్,చింతల లింగస్వామి, పులమోని నర్సింహ్మా,రాసమళ్ళ వీరస్వామి, చిలువేరుసోమయ్య,ఎర్రోల్ల లింగస్వామి,ఉప్పరగోని నగేష్, దోటిలింగస్వామి,గుత్తా రవీందర్ రెడ్డి, వేము గాలయ్య,ఏడ్ల శీతయ్య తదితరులు పాల్గొన్నారు.

మోడీ గో బ్యాక్.?

● సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

రాష్ట్ర విభజన హామీలు అమలు చేయని మోడీ రాష్ట్రానికి వచ్చే అర్హత లేదని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు.శుక్రవారం జిలా కేంద్రంలోని ధర్మబిక్షం భవనంలో నిమ్మల ప్రభాకర్ అధ్యక్షతన జిల్లా ముఖ్య నాయకులు సమావేశంలో హాజరై మాట్లాడారు. సింగరేణి బొగ్గు గనులకు టెండర్లు పిలిచిన నరేంద్ర మోడీకి తెలంగాణలో అడుగుపెట్టే నైతిక హక్కు లేదు..తెలంగాణకు తీరని అన్యాయం చేసిన ప్రధాని నరేంద్ర మోడీ, వందే భారత్ రైలు ప్రారంభం కొరకు నేడు హైదరాబాద్ పర్యటనను నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహాల వద్ద నల్ల బ్యాడ్జీలు నల్లజెండాలతో ప్రదర్శన ఉంటుందన్నారు.విభజన హామీలైన బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ సాగునీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా, గిరిజన విశ్వవిద్యాలయం లాంటి రాష్ట్ర విభజన హామీలు అమలు చేయని నరేంద్ర మోడీకి తెలంగాణలో అడుగుపెట్టే నైతిక హక్కు లేదన్నారు.ఈ సమావేశంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు బూర వెంకటేశ్వర్లు, బొమ్మగానిశ్రీనివాస్, చామలఅశోక్, గోపగానిరవి, జిల్లా మైనార్టీ నాయకులు పాషా తదితరులు పాల్గొన్నారు.





మంత్రి ఇంటి ముందు ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

టీఎస్పీఎస్సీ పరీక్షాపత్రాల లీకేజీ బీజేపీ, బీఆర్ఎస్ రాజకీయ క్రీడగా మారి, లక్షలాది మంది విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని సీపీఐ(ఎంఎల్)ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు.శుక్రవారం జిలా కేంద్రంలోని విక్రమ్భవన్లో ఆయన విలేకర్లతో మాట్లాడారు.టీఎస్పీఎస్సీ, పదోతరగతి ప్రశ్నాపత్రం లీకేజీలకు ప్రధాన సుత్రదారులు, పాత్రదారులు ఎవరో నిగ్గు తేల్చడానికి సిట్టింగ్జడ్జితో విచారణ జరిపించాలని కోరారు.ఇంత తీవ్రమైన ఈ సమస్యను పక్కదారి పట్టించి, రాజకీయక్రీడగా మార్చి, పోలీస్ క్రిమినల్ కేసులు, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య పోరాటంగా మారడం శోచనీయమన్నారు.బండిసంజయ్ రాజకీయ క్రీడ, రాజకీయఅవకాశవాదం,ఈ లీకేజీల వ్యవహారాన్ని రక్తి కట్టించిందన్నారు. నిరుద్యోగులకు లక్ష రూపాయల ఇవ్వాలని, నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రేపు మంత్రి జగదీశ్రెడ్డి ఇంటి ముందు సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కమిటీ అధ్వర్యంలో నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక,ఐఎఫ్టీయూ జిల్లా కార్యదర్శి రామోజీ, పీవైఎల్ జిల్లా నాయకులు గొగుల వీరబాబు, పుల్లూరి సింహాద్రి, హుస్సేన్ పాల్గొన్నారు.



ఘనంగా సురేష్రావు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-పెన్పహాడ్

కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు తూముల సురేష్రావు జన్మదిన వేడుకలు ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నారాయణ ప్రవీణ్రెడ్డి, గజ్జల సైదిరెడ్డిల ఆధ్వర్యంలో శుక్రవారం మండలకేంద్రంలో కార్యకర్తల నడుమ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భారీకేక్ను కట్ చేసి ప్రజలకు పంపిణీ చేశారు. సాయంత్రం మండల కేంద్రంలో బలగం సినిమాను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఆకారపు సైదులు, మచ్చనాగయ్య, నక్కసందీప్, పవన్, బ్రహ్మచారి, మైసయ్య, బోడపరుశరాములు, జానయ్య, ఉపేందర్రెడ్డి, రుగేందర్రాజు, సైదులు, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు మానవాళికి పాపవిమోచన క్రయదనమే 'గుడ్ ఫ్రైడే'

నవతెలంగాణ-చివ్వెంల

ఏసుక్రీస్తూ మానవాళికి పాప విమోచన క్రయదనమే 'గుడ్ఫ్రైడే' అని బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ డాక్టర్ దుర్గంప్రభాకర్ అన్నా రు.శుక్రవారం మున్సిపాలిటీపరిధిలోని (4వ వార్డు) ఖాశీంపేటలోని బేతెస్థ ప్రార్ధనమందిరంలో ఘనంగా గుడ్ఫ్రైడే ఆరాధన నిర్వహించారు.ఈ సందర్భంగా బేతెస్థ మినిస్ట్రీస్ ఫౌండర్, సూర్యాపేట జిల్లా పాస్టర్స్



గరిడేపల్లిలో..



చివ్వెంలలో..

అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ డా దుర్గం ప్రభాకర్ క్రైస్తవులకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.

పెన్పహాడ్ : మండలపరిధిలోని చీదెళ్ళ గ్రామంలోని పెనుయేలు వర్షిప్సెంటర్లో గుడ్ఫ్రైడే ఆరాధన ఘనంగా నిర్వహించారు. తొలుత గుడ్ ఫ్రైడే సంకీర్తనలు ఆలపించారు.అనంతరం ఆ సంఘకాపరి పాస్టర్ జెజె సామ్యూల్సన్ మాటాడారు.ఈ కార్యక్రమంలో చర్చి సభ్యులు మాణిక్యమ్మ, పౌలు, లాజరు, సమాధానం, సువార్త, వీరాచారి, పరిమళ, మార్తమ్మ, జానకమ్మ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి:మండలపరిధిలోని గడ్డిపల్లి గ్రామంలోని మంచి కాపరి సంఘంలో గుడ్ఫ్రైడే ఆరాధన ఘనంగా నిర్వహించారు.తొలుత గుడ్ఫ్రైడే సంకీర్తనలు ఆలపించారు.అనంతరం ఆ సంఘకాపరి పొరండ్ల ఇమ్మానియేలు మాట్లాడుతూ ప్రపంచ మానవాళి కోసం తనం ప్రాణం పణంగా పెట్టి లోక పాపముల నుండి యేసుక్రీస్తు విడిపించాడన్నారు.ఈ కార్యక్రమంలో చర్చి సభ్యులు పుల్లయ్య, గాబ్రియేలు, అంజి, శ్రీను, రాజు, ధనమ్మ, అరుణ, స్వప్న, కవిశ్రీలేఖ, కవిరీతిక, పిల్లలు తదితరులు పాల్గొన్నారు

హమాలీకార్మికులకు గుర్తింపు కార్డులివ్వాలి

నవతెలంగాణ-హుజూర్నగర్

స్థానిక మార్కెట్ యార్డులో పనిచేస్తున్న హమాలీకార్మికులందరికీ గుర్తింపు కార్డులివ్వాలని ఐఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురువయ్య డిమాండ్ చేశారు.శుక్రవారం హమాలీ కార్మిక సంఘం యూనియన్ అధ్యక్షుడు తోట లక్ష్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.అధికారులు హమాలీ కార్మికులకు ఆరోగ్య భద్రత కార్డులు ఇవ్వాలని కోరారు.కార్మిక సంక్షేమ శాఖ ద్వారా అందుతున్న ప్రయోజనాలను కార్మికులకు తెలియజేసి వారికి అవగాహన పెంపొందించాలన్నారు.కార్మిక చట్టాల ద్వారా హమాలీ కార్మికులకున్న ప్రయోజనాలను ఈ సందర్భంగా గురువయ్య వివరించారు.ఈ కార్యక్రమంలో ములకలపల్లి నర్సింహారావు,సీహెచ్.నాగరాజు, పి.జానకి, శీలం కృష్ణయ్య, గోవింద శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-తుంగతుర్తి

బీఆర్ఎస్తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు.శుక్రవారం మండలపరిధిలోని సంగెం గ్రామంలో 4 లక్షల రూపాయల విలువగల మండల పరిషత్ నిధులతో డ్రయినేజీకాల్వ పనులను స్థానిక సర్పంచ్ ఏశమల్ల సుశీల సామేల్తో కలిసి శంకుస్థాపన చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, ఉపసర్పంచ్ అనిత లింగయ్య,ఉపాధ్యక్షులు మల్యాల రాములు, గ్రామ శాఖ అధ్యక్షులు జటంగి రవి, మల్లయ్య, కలకోట్ల మల్లేష్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వేసవిలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

వేసవి కాలం దృష్ట్యా దొంగతనాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసులు పలు సూచనలు చేశారు. ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ సెలవుల్లో ఇంటి నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు విలువైన వస్తువులను ఇంట్లో ఉంచొద్దన్నారు.ఆరు బయట నిద్రించే సమయంలో ఇంటికి తాళాలు వేసుకోవాలన్నారు.ఇంటి నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు పోలీసులకు సమాచారం అందిస్తే పెట్రోలింగ్ ముమ్మరం చేస్తం, బయటికి వెళ్లే సమయంలో వాట్సాప్ నెంబర్ 8712686040కు ఇంటి అడ్రస్ ఎన్ని రోజులు బయటకు వెళు తున్నారో అనే విషయాన్ని సంక్షిప్త సందేశం ద్వారా పోలీసులకు అందించాలన్నారు.వీలైనంత వరకు త్వరగా ప్రయాణం ముగించుకొని వచ్చేలా చూసుకోవాలన్నారు.పక్కింటి వారి ద్వారా ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవడం మంచిదని సూచించారు..

జనసేన ఆధ్వర్యంలో ఇఫ్తార్విందు

నవతెలంగాణ-నేరేడుచర్ల

జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ను ఘనంగా నిర్వహించారు.హుజూర్నగర్ నియోజకవర్గంలోని నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో జనసేన నియోజకవర్గ కార్యనిర్వాహకులు సరికొప్పుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం అంటే సర్వమత సమ్మేళనమని, భిన్నత్వంలో ఏకత్వమన్నారు. ముస్లిం సోదరులు ఎంతో నియమనిష్ఠలతో చేసే ఉపవాసం ఎంతో పవిత్ర మైనదన్నారు.ఈ విందు ఏర్పాటు చేయడం తనకు సంతోషాన్ని ఇచ్చిందన్నారు.ముస్లిం సోదరులకు ముందుగానే రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కొమ్రరాజు శ్రీను, చారి, నాగవాసు, చరణ్, చందు, పవన్ లక్ష్మణ్, పవన్కల్యాణ్, మధు, అంజి నేరేడుచర్ల ముస్లిం సోదరులు ఇబ్రహీం, ఎలక్ట్రికల్ గౌస్భాయ్, ఇస్తియాక్, మతపెద్దలు పాల్గొన్నారు.



దేవాలయానికి విరాళం

నవతెలంగాణ-పెన్పహాడ్

మండలపరిధిలోని దూపహాడ్ గ్రామంలో నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ సీతారామచంద్రస్వామి, దుర్గామహేశ్వర, దేవాలయ నిర్మాణంలో భాగంగా శుక్రవారం మాతంగి అరవింద్ ఉషారాణి దంపతులు 10116 రూ.లు విరాళంగా సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావుకు శుక్రవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో దొంగరి నాగయ్య, జడవీరయ్య కొప్పోలు రంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

యర్రవరంలో ఇఫ్తార్ విందు

● మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని యర్రవరం గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు లతీఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్విందులో మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మసీద్లో ప్రత్యేకప్రార్ధనలు చేశారు.అనంతరం ముస్లిం సోదరులతో కలిసి విందులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ వీరేపల్లి సుబ్బారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకటాచారి, వేమూరిమధు, పీఏసీఎస్ చైర్మెన్ నల్లజాల శ్రీనివాసరావు, వైస్చైర్మెన్ సుభాష్రెడ్డి, కోఆప్షన్ సభ్యులు షేక్ఉద్దండు, వరదారావు,నాగుల్మీరా, సైదా,ఖాజా,జానిమియా, పెద్దలు పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందు

నవతెలంగాణ-మిర్యాలగూడ

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం రాత్రి మిర్యాలగూడ పట్టణంలోని మస్జీద్ ఏ సరాయే మీరాలంలో 36 వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జ్, స్వర్ణకారుల సంఘం పట్టణ మాజీ అధ్యక్షులు అబ్దుల్, ఎండీ. అబ్దుల్లా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా టీయుడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ. అస్లాం, 46 వార్డ్ కౌన్సిలర్ సలీం, ఏఐఎఫ్బి జిల్లా అధ్యక్షులు ఎండీ.సమీ ఖాద్రి హాజరై మాట్లాడారు. ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. స్నేహ భావానికి ప్రతీక ఇఫ్తార్ అన్నారు. స్వర్ణకారుల సంగం సభ్యులు షేక్ ఖాలీల్, షేక్ బాషుల ఆధ్వర్యంలో హరీస్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కరీముల్లా, యూసుఫ్ అలీ, మన్నాన్, జానీ, నాహీద్ జాంగిర్ అలీ ఆరిఫ్, నజీర్, ముజీబ్, ఆ యాజ్, గఫార్, మోహిద్, కరీం, రిజ్వాన్ ఆసిఫ్ అలీ, బషీర్, హంజా, అబ్బాస్, హబీబ్, వాజిద్ అలీ, షారుక్, పాల్గొన్నారు.



వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది



ఆత్మకూర్ఎం:వడగండ్ల వానలతో పంటలు నష్టపోయిన రైతులతోపాటు పౌల్ట్రి రైతులను ఆదుకోని అండగా ఉంటుందని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. మండలలోని పారుపల్లి గ్రామంలో ఇటీవల భారీ ఈదురు గాలుతో కురిసిన అకాల వర్షాలకు గ్రామానికి చెందిన పౌల్ట్రీ రైతులు లగ్గాని రమేష్, పోతుగంటి అంజయ్య, శ్రీనివాసు, రాముకు చెందిన కోళ్ల ఫారాలు పూర్తిగా ధంసమై,కోళ్లు చనిపోయాయి. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ సునీత మహేందర్ రెడ్డి శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నష్టపోయిన ఏ ఒక్క రైతు కూడా అధైర్య పడవద్దని, ప్రభుత్వపరంగా పౌల్ట్రీ రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పారుపల్లి గ్రామ సర్పంచ్ లగ్గాని రమేష్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు భాషబోయిన ఉప్పలయ్య యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు లగ్గాని రంగయ్య గౌడ్ నాయకులు కాంబోజు భాను ప్రకాష్, ప్రవీణ్ రెడ్డి, కాలే మల్లేష్, రామ్ రెడ్డి, గొడ్డేటి శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

ఆలేరు రూరల్: మండలంలోని కొల్లూరు గ్రామంలో బాప్టిస్ట్ చర్చిలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలను పాస్టర్ జాను గీత శుక్రవారం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు జోసెఫ్ ,బాబు, దేవదానం, మధు, మల్లేష్ ,పృధ్వి ,విక్రమ్ ,జీవన్, జ్యోతి, సువర్ణ, ప్రేమలత, శోభారాణి, కవిత, స్వప్న ,లాస్య తదితరులు పాల్గొన్నారు.

గురు పౌర్ణమి వేడుకలకు హాజరైన షీ టీం నేషనల్ ,రాష్ట్ర మెంబర్స్

ఆలేరురూరల్ :మండలంలోని కొలనుపాక గ్రామంలో జైనా దేవాలయంలో జరిగిన గురు పౌర్ణమి వేడుకలకు రాష్ట్ర కరాటే ఇన్‌చార్జి రవి మాస్టర్ , రాష్ట్ర షీటీం ఇన్‌చార్జి నేషనల్ టీమ్ మెంబర్ తెలంగాణ రుద్రమదేవి, సెల్ఫ్ డిఫెన్స్ చోటా ఖాన్ ,అండ్ కరాటే లక్ష్మి హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కరాటే ప్రెసిడెంట్ క్రాంతి బి ఆర్ఎస్ మండల నాయకులు దూసరి గణేష్ ,ఉప్పుగడ్డ యువసేన నెంబర్ చిట్టబోయిన ప్రవీణ్ ,జైన్ మందిర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పద్మావతి రైలు ఢీకొని యువకుడి మృతి

ఆలేరుటౌన్ : రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని రైల్వే గేట్ వద్ద గురువారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు రైల్వే హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం బీహార్ కు చెందిన వలస కూలి వెల్డర్, రాజ్ కుమార్ , వయసు దాదాపు 23, రైల్వే ట్రాక్ దాటుతుండగా సికింద్రాబాద్ నుండి తిరుపతి వెళ్లే పద్మావతి ఎక్స్‌ప్రెస్ ఢీకొనడంతో ప్రమాదవశాత్తు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు బీహార్ రాష్ట్రం సోహార్ జిల్లాకు చెందిన వ్యక్తిగా పోలీసులు తెలిపారు . పట్టణంలోని ఇండియన్ పెట్రోల్ బంకు సమీపంలో ఆ నిర్మాణ పనుల నిమిత్తం తన అన్న రాజ్ కుమార్ తో కలిసి ఇక్కడికి వచ్చి పనులు చేస్తున్నట్లు తెలిసింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

దేశంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్

చౌటుప్పల్‌రూరల్:దేశంలో మోడీ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గూడూరు జనార్ధన్ రెడ్డి అన్నారు.మండలంలోని పంతంగి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్ సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యవసర ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారనీ విమర్శించారు. కాంగ్రెస్ హయంలోనే దేశంలో అనేక సంక్షేమ పథకాలు అమలు జరిగాయని తెలిపారు .తెలంగాణలో బిజిపి నీ నిలువరిస్తు,తెలంగాణలో కాంగ్రెస్ పాగ వేయడం ఖాయమని అన్నారు.మండలంలో కాంగ్రెస్ పార్టీ కోసం కార్యకర్తలు పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక రంజాన్

రాజాపేట: మతసామరస్యానికి ప్రతీక రంజాన్ అని గొంగిడి యువసేన అధ్యక్షుడు ఎండి.అజ్గర్ పేర్కొన్నారు. మండలంలోని పారుపల్లి గ్రామంలో పురాతన మసీదులో అస్గర్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎడ్ల స్వరూపా రామచంద్ర రెడ్డి ,ఎంపీటీసీ రాపోలు కవిత తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ ఎంపీటీసీలు, శీతాల వీరయ్య, రావుల బాలరాజు, సీనియర్ జర్నలిస్టు చీర మహిపాల్, జానకి రాములు పాల్గొన్నారు.

కనక దుర్గాదేవికి ముక్కుపుడక బహూకరణ

ఆలేరు టౌన్: మండల కేంద్రంలో శుక్రవారం శ్రీ కనకదుర్గ దేవి ఆలయంలో అమ్మవారికి పట్టణానికి చెందిన చింతకింది కీర్తి, కృష్ణ రూ.12 వేల విలువగల ముక్కుపుడక బహూకరించారు. 25 కేజీల బియ్యాన్ని ఆలయ కమిటీకి అందజేశారు. గడ్డం రేణుక,శంకర్ పెళ్లిరోజు పురస్కరించుకొని అమ్మవారి సన్నిధిలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ కొలుపుల హరినాథ్, బేతి రాములు పాల్గొన్నారు.

మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం

ఆత్మకూర్ ఎం: మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు గోడిషల రాములు తల్లి అయిలమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా శుక్రవారంగ్రామ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ పరామర్శించి, రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆరెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నరుకుడు బిందెల సైదులు మాజీ సర్పంచ్ పెండెం పురుషోత్తం నాయకులు మధుసూదన్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

ఆలేరు రూరల్:మండలంలోని ఇక్కుర్తి గ్రామంలో ఇటీవల చనిపోయిన శివరాత్రి బక్కమ్మ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆదేశానుసారం బీఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ మహేష్ పరామర్శించి 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మొగులయ్య ,గ్రామ శాఖ అధ్యక్షులు ఉమా శంకర్ ,చిరబోయిన మల్లేశం, శ్రీరామ్ రెడ్డి ,రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ప్యాసింజర్ రైలు కోరుతూ కేంద్ర మంత్రికి వినతి



నవ తెలంగాణ -ఆలేరుటౌన్

ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ప్యాసింజర్ రైళ్లను కోరుతూ పార్లమెంటు సభ్యులు ఉత్తంకుమార్‌రెడ్డి ,రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి పలు డిమాండ్లని కేంద్రమంత్రి ముందు ఉంచారు. డోర్నకల్ - నేలకొండపల్లి - కోదాడ - హుజూర్ నగర్ - నేరేడుచర్ల - మిర్యాలగూడ కొత్త రైల్వే లైన్ మంజూరు చేసి వెంటనే పనులు మొదలు పెట్టాలని కోరారు. మోతమర్రి - జగ్గయ్యపేట - మేళ్లచెర్వు - మఠంపల్లి - జాన్ పహాడ్ - విష్ణు పురం - మిర్యాలగూడ రైల్వే లైన్ లో ప్యాసింజర్ రైళ్లను,వందే భారత్, నారాయణాద్రి,విశాఖ, చెన్నై ఎక్స్ ప్రెస్ రైళ్లను నల్గొండ, మిర్యాలగూడ లో హల్ట్ కల్పించాలని,ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరి నిర్మించాలని,రైల్వే మంత్రి కి ఎంపీ ఉత్తమ్ సుదీర్ఘంగాఈ పై విషయాలను పలుమార్లు పార్లమెంట్ లో ప్రస్తావించాన ని ఇవి అత్యవసరమైన విషయాలని రైల్వే మంత్రికి విజ్ఞప్తి చేశారు.రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ గ సానుకూలంగా స్పందించారని తెలిపారు.



బీజేపీ ప్రభుత్వ విధానాలతో ప్రజలకు కార్మికులకు తీరని అన్యాయం

- సీపీఐ జిల్లాకార్యదర్శి గోద శ్రీరాములు

నవతెలంగాణ- ఆత్మకూర్ ఎం

దేశ ప్రధానినరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలతో వివిధ ప్రభుత్వ రంగాలను ప్రైవేటీకరణ చేయడంతోదేశంలోని ప్రజలకు,కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జేఏఎస్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సిపిఐపార్టీ మండల సమితి సమావేశంలో ఆయనపాల్గొని మాట్లాడారు. వివిధరంగాల్లో జరుగుతున్న అన్యాయాలను, దేశ సమైక్యత ,సమగ్రతలకు వాటిల్లే ప్రమాదాలను ప్రజలకు వివరించడం కోసం, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోవడం కోసం ఈనెల14నుండిమే14 వరకు ఇంటింటికి సిపిఐపేరుతో ప్రజలనుపార్టీ శ్రేణులు కలవనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగ నియామకాలను వెంటనే భర్తీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుల ముత్యాలు, సుంకరి హరిచంద్ర, మండల సిపిఐ పార్టీ కార్యదర్శి జల్ది రాములు, పార్టీ మహిళా జిల్లా గౌరవ అధ్యక్షులు గుర్రం రాజమణి, ఏ ఐవై ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ మండల నాయకులు జక్క దయాకర్ రెడ్డి, మారుపాక వెంకటేశం, సుల్తాన్ పురుషోత్తం, కసరబోయిన సత్తయ్యసిద్ధులు, ఎండి నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని మంత్రికి వినతి

నవతెలంగాణ భువనగిరి రూరల్



రాష్ట్రంలో వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వికలాంగులు తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావును శుక్రవారం తన నివాసం వద్ద కలిసి వినతి పత్రం అందజేశారు. వికలాంగుల శాఖకు బడ్జెట్ పెంచాలి, హెల్త్ కార్డులు ఇవ్వాలని, ఆరోగ్య శాఖలో బ్యాక్ లాగ్ పోస్టులు వికలాంగులకే ఇవ్వాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి,రాష్ట్ర అధ్యక్షులు కిరణ్ గుత్తికొండ, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మెరుగు శివక్రిష్ణ , యాదాద్రి జిల్లా అధ్యక్షులు కనకబోయిన నాగరాజు ఉన్నారు.

11న జ్యోతిరావు పూలే జయంతి



నవతెలంగాణ - భువనగిరి

ఈనెల 11న జరిగే మహాత్మా జ్యోతిరావు పూలే 197 జయంతి ఉత్సవాలను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలంతా కలిసి విజయవంతం చేయాలని ఉత్సవాల సమన్వయ కమిటీ కన్వీనర్ మాటూరి అశోక్ కోరారు. శుక్రవారం స్థానిక ఎస్వీ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఈనెల 10న మహా బైక్ ర్యాలీ నిర్వహించాలని కోరారు. 11న మంగళవారం ఉదయం 9 గంటలకు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ప్రారంభం చేసుకోవాలని కోరారు. సంఘసంస్కర్త, మహిళా పక్షపాతి మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాలను పార్టీలకతీతంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల సమన్వయ కమిటీ కోబి కన్వీనర్ కొత్త నర్సింహ స్వామి, రావుల రాజు, ఏశాల అశోక్, కొడారి వెంకటేష్, గుర్రం వసంత, పిట్టల బాలరాజు, మచ్చ నర్సింహ, దేవరకొండ నర్సింహ చారి, కొత్త బాలరాజు, నాయకులు తంగెళ్ళపల్లి రవికుమార్, పోత్నక్ ప్రమోద్ కుమార్, బెండె శ్రీకాంత్, పచ్చర్ల జగన్, జక్కుల మల్లేష్, నీలం నర్సింహ, ఈరబోయిన నాగభూషణం పాల్గొన్నారు.



నివాళులర్పించిన రాజ్యసభ మాజీ సభ్యులు ఆనంద భాస్కర్

నవతెలంగాణ- రామన్నపేట

బీఆర్ఎస్ జాతీయ సీనియర్ నాయకులు, రాజ్యసభ మాజీసభ్యులు రాపోలు ఆనందభాస్కర్ శుక్రవారం మండలంలోని సిరిపురం గ్రామంలో యువజన నాయకులు రాపోలు రాజశేఖర్ నాయనమ్మ రాపోలు లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట జడ్పిటిసి పున్నలక్ష్మిజగన్మోహన్, రిటైర్డ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాపోలు పుండరీకం, రిటైర్డ్ తహసీల్దార్ రేవల్లి నర్సయ్య, రాపులు రామేశ్వరం, పాండు, పద్మశాలి సంఘం నాయకులు పున్న వెంకటేశం, జెల్లా వెంకటేశం, లవణం ఉపేందర్, విష్ణు, శ్రీనివాస్, సుదర్శన్ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



మంత్రిఎర్రబెల్లిని మర్యాదపూర్వకంగా కలిసిన పల్లె హరిగౌడ్

నవతెలంగాణ-రాజాపేట

పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును రఘునాథపురం గ్రామానికి చెందిన పల్లె హరి గౌడ్ శుక్రవారం మంత్రి కార్యాలయంలో మరియాపూర్వకంగా కలిసి లక్ష్మీ నరసింహ స్వామి ప్రసాదాన్ని అందజేశారు. అదేవిధంగా చీరాల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా దేవస్థానం ఆలయ చైర్మన్, కీసర ఎంపీపీతో కలిసి ఆహ్వానించారు. రఘునాథపురం గ్రామ అభివృద్ధికి 50 లక్షలు నిధులు మంజూరు చేయాలని కోరగా మంత్రి స్పందించి త్వరలో మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ,బల్ల సుదర్శన్ , పల్లె శివ గౌడ్ ,రాము గౌడ్ , పవన్ తదితరులు పాల్గొన్నారు.

బలగం సినిమా ప్రదర్శన

నవతెలంగాణ -ఆలేరురూరల్

మండలంలోని శారజి పేట గ్రామంలో గురువారం రాత్రి గ్రామ సర్పంచ్ బండ పద్మ పర్వతాలు గ్రామస్తులకు బలగం సినిమాను ఉన్నత పాఠశాల గ్రౌండ్లో ఎల్ఈడి స్క్రీన్ పై చూపించారు. ఈ సినిమాలో పల్లెటూరు వాతావరణం బంధుత్వాల గురించి సినిమాలో చూసిన కొందరు గ్రామస్తులు కంటనీరు పెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ మహేందర్ ,సెక్రటరీ జనరల్ రచ్చ రామ నరసయ్య, వార్డు సభ్యులు దూడల శ్రీధర్, పసుపుల సురేష్, గ్రామపంచాయతీ సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

సామాజిక సేవా శిఖరం 'మునీర్'

- రంజాన్ కిట్ల పంపిణీలో మధుసూదన్‌రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ సామాజిక సేవా శిఖరమని నాగార్జున విద్యా సంస్థల చైర్మెన్ అనుముల మధుసూదన్‌రెడ్డి అభివర్ణించారు. అన్ని వర్గాల ప్రజలకు ఆయన నిర్వర్తిస్తున్న సేవా కార్యక్రమాలు చేరువవుతున్నాయని కొనియాడారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని ఫ్రెండ్స్ ఫస్ట్ ఎయిడ్ క్లినిక్ వద్ద డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 50 ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రంజాన్ కిట్లు పంపిణీ చేయాలనే ఆలోచన మహోన్నతమైనదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హమీద్ షేక్, ఏఎస్ఐ పల్లె కిషోర్, జనయేత్రి ప్రెసిడెంట్ నర్సింహ, కార్యదర్శి సంజీవరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పొగుల సందీప్, సుదర్శన్‌రెడ్డి, జాజుల కృష్ణ, షేక్ అహ్మద్, జనయేత్రి సభ్యులు వెంకట్ రామ్‌నాయక్, ఉపాధ్యక్షులు తాజ్ బాబా, తదితరులు పాల్గొన్నారు.

వేశ్యమాత పుస్తకావిష్కరణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



జమ్ము కాశ్మీర్‌లోని 11వ శతాబ్దంలో అప్పటి సాంఘిక, ఆర్థిక పరిస్థితులపై సంస్కృత పండితులు క్షేమేంద్రుడు సంస్కృతంలో రచించిన సమయ మాతృకను రచయిత శ్రీనివాసరావు తెలుగులో వేశ్యమాతగా అనువదించారు. ఈ పుస్తకాన్ని శుక్రవారం జిల్లా కేంద్రంలోని కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి జూనియర్ కళాశాలలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి దస్రునాయక్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చిలువేరు సాహితీ కళా పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు, సిరివెరు లింగమూర్తి, రచయిత శ్రీనివాసరావు, గోపాల్ రెడ్డి,వెంకటేశ్వరరావు, తెలుగు, సంస్కృతి అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఆధ్యాపకులను క్రమబద్ధీకరించాలి...

రాష్ట్రంలోని ప్రభుత్వ కళాశాలలో ఎన్నో ఏండ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని ప్రభుత్వ కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రవిగౌడ్ కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి జూనియర్ కళాశాలలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటం ఎదుట కాంటాక్ట్ అధ్యాపకులు మౌనం పాటిస్తూ తమ ఆవేదనను తెలియజేశారు. కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులర్ చేస్తామని గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు తమను రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ అధ్యాపకులు లింగమూర్తి, సాయిలు, ప్రభాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఏఐసీసీ సెక్రెటరీని కలిసిన కొండేటి మల్లయ్య

నవతెలంగాణ-నకిరేకల్

ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్‌ను శుక్రవారం నకిరేకల్ నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి హైద్రాబాద్‌లోని గాంధీభవన్‌లో కలిసినట్లు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య తెలిపారు. నియోజకవర్గంలోని మండల కమిటీలను ప్రకటించిన వెంటనే హోల్డ్‌లో పెట్టిన విషయమై రోహిత్ చౌదరితో చర్చించగా త్వరలోనే కష్టపడే కార్యకర్తలకు అన్యాయం జరగకుండా పీసీసీ ద్వారా త్వరలోనే మండల కమిటీలను ప్రకటిస్తామని చెప్పినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

11న వేలం పాట

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ పరిధిలో జాతీయ రహదారిపై గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ఒక సంవత్సరం కాల పరిమితి వరకు కొబ్బరికాయలు, పూజా సామాగ్రి, శీతల పానీయాలను విక్రయించే హక్కు, కొబ్బరి సేకరించేందుకు హక్కు కోసం ఈనెల 11వ తేదీన వేలం పాట నిర్వహించనున్నట్లు దేవాలయ అధికారి అంబటి నాగిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు రెండు లక్షల రూపాయల డిపాజిట్ ను డీడీ రూపంలో గానీ, నగదు రూపంలోగానీ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని పేర్కొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-నాంపల్లి

మండల కేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యులు శిరందాస్ సత్యనారాయణ గత ఆదివారం అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న నాంపల్లి జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి శుక్రవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి పది వేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో నక్క చంద్రశేఖర్, సంగెపు గణేష్, ఈద శేఖర్, గజ్జెల గెల్వారెడ్డి, కోరె సాయిరాం, కోరే జయ రాములు, ఎదుల్ల యాదగిరి, కోరే నగేష్ తదితరులు పాల్గొన్నారు.



పల్లెల్లో మారుమోగుతున్న 'బలగం'

- 'బలగం'తో పల్లెల్లో పెరుగుతున్న బంధుత్వం
- క్లైమాక్స్ సీన్‌తో కన్నీరు



నవతెలంగాణ-మునుగోడు

ప్రస్తుత సమాజంలో బంధుత్వాలను మరిచి అన్నదమ్ముల ఆప్యాయతను మరిచి భూముల కోసం ఆస్తుల కోసం అన్నదమ్ముల మధ్య పచ్చి గడ్డి వేస్తే బగ్గు మంటున్న రోజులివి. ఇలాంటి రోజుల్లో హాస్యనటుడు వేణు దర్శకత్వంలో మార్చి 3న విడుదలైన బలగం సినిమా ఏ ఊరిలో చూసినా కచ్చిర్ల వద్ద ఎల్‌ఈడీ స్క్రీన్లు గ్రామంలోని ప్రజలంతా ఒకే వద్ద గుమ్మి కుడి చూస్తున్నారు. ఎవరి నోట విన్నా బలగం, ఎవరి చేతిలోని సెల్ ఫోన్లోలో నైనా బలగం.. బలగం.. బలగం.. అనే పదమే పల్లె పల్లెనా మారు మోగుతున్నది. బలగం సినిమాలోని పల్లె అందాలను, కొమరయ్య పల్లెలలో పలకరింపులు, కొమరయ్య అంతిమయాత్ర తీరు, మొగులయ్య దంపతులు పాడిన క్లైమాక్స్ సీన్‌తో పల్లెల్లో ప్రజలకు కన్నీళ్లు తెప్పించే విధంగా ఉంది.

పల్లెల్లో బలగంతో బంధుత్వాలను తెగిపోయి బాధపడుతున్న కుటుంబాలకు కనువిప్పు కలిగే విధంగా ఉండడంతో పట్టణాలలో, జిల్లా కేంద్రాలలో థియేటర్లలో నడిచే సినిమాను పల్లెల్లో ప్రజలకు చూపించాలనే లక్ష్యంతో మండలంలోని ఆయా గ్రామాలలో ప్రజాప్రతినిధులు, నాయకులతో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థలు ప్రజాసంఘాల నాయకులు తమ కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థంగా బలగం సినిమాను ప్రజలకు చూపిస్తున్నారు.

ప్రస్తుత సమాజంలోని ప్రజల జీవితాలను కండ్లకు కట్టినట్టు చూపించిన బలగం సినిమాను, ఆస్కార్ అవార్డుకు ఎంపిక చేయాలని సినిమాలు చూసిన ప్రజలు కోరుతున్నారు.

నిజ జీవితాన్ని కళ్ళకు కట్టినట్టు చూపించారు..

వరంగంటి శంకర్ (పులిపలుపుల గ్రామం)



ప్రస్తుత సమాజంలో అన్న, చెల్లెలు చిన్న చిన్న విషయాలలో గొడవలు పడి సంవత్సరాల తరబడి బంధుత్వాలను మర్చిపోయి ఉంటున్నారు. ప్రజలకు కనువిప్పు కలిగే విధంగా నిజ జీవితాని కండ్ల ముందు ఉంచింది బటగం సినిమా.

బంధుత్వాలను బలపరుస్తున్న బలగం సినిమా

కేశబోయిన మల్లేష్ (చోల్లేడు గ్రామం)




భూముల కాడ, ఆస్తుల కాడ గొడవలు పడి ఎలాంటి ఆప్యాయతలు లేకుండా ఉంటున్న ప్రజలకు కనువిప్పుగా బలగం ఉంది. బలగం సినిమా తో ఎన్నో సంవత్సరాల నుండి మాట్లాడుకొని అన్నదమ్ములు అక్క, చెల్లెలు బలగం సినిమా చూసి కలుసుకుంటున్నారు.

రాబోయే తరానికి కూడా బలగం ఆదర్శంగా ఉంటుంది.

ఎనకటి కళాకారులతో ఈ సినిమాకు మంచి గుర్తింపు లభించింది

ఐతరాజు అంజయ్య (కొరటికల్ గ్రామం)



గతంలో బుడగజంగాలు, ఒగ్గు కళాకారులు గ్రామాల్లోకి వచ్చి కథలు చెప్పి పూట గడుపుకునేవారు. అలాంటి కళాకారులను గుర్తించి సినిమాలలో అవకాశం కల్పించారు. కులవృత్తుల గౌరవ పెరిగే విధంగా ఉండడంతో బలగం సినిమాకు మంచి గుర్తింపు లభిస్తుంది. ఇలాంటి సినిమాలు చూసినప్పుడు వెనకటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటున్నాం.

ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా ప్రదర్శన చేస్తున్నాను..

నారాబోయిన రవిముదిరాజ్ (బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు)



గ్రామాలలో మరుగున పడిన కళాకారులను గుర్తించి ప్రస్తుత కంప్యూటర్ యుగంలో పూర్వ సంప్రదాయాలను పెంపొందించే విధంగా, ప్రజలలో ఆప్యాయతలు పెంచే విధంగా బలగం సినిమా ఉంది. ఆ సినిమా చూసిన వెంటనే మా చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకొచ్చి ప్రతి గ్రామంలో ఈ సినిమాను ప్రజలకు చూపించాలని లక్ష్యంతో సొంత ఖర్చులతో ప్రతి ఊరులో ఎల్ఈడి స్క్రీన్‌ల ద్వారా ప్రదర్శన చేస్తున్నాను.

సాగునీటి ప్రాజెక్టుల కోసం పాదయాత్రలు, ప్రచార జాతాలు

నవతెలంగాణ-నకిరేకల్

జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పూర్తి కోసం ఈనెల 14 నుండి మే 14 వరకు జరిగే సీపీఐ పాదయాత్రలను, ప్రచార జాతాలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. శుక్రవారం ఆ పార్టీ నియోజకవర్గ కౌన్సిల్ సమావేశం శకుంతల ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఎస్ఎల్బీసీ సొరంగం, దిండి ఎత్తిపోతల పథకం, బి వెల్లంల ప్రాజెక్టు పూర్తికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శులు గౌని లక్ష్మీ నరసయ్య, ఎండీ. అక్బర్, పెండ్యాల శంకర్, బొడిగ సైదులు, ఎండీ.జాంగిర్, వెంపటి శ్రీనివాస్, జిల్లా సత్యం ఎస్కే షరీఫ్, ధార లక్ష్మయ్య, వంగాల నాగయ్య, బోలుగూరి లింగయ్య, నరసింహ, వెంకటయ్య, పాల్వాయి విద్యాసాగర్, కుండాల సత్తయ్య, రావుల చిన్న వెంకన్న పాల్గొన్నారు.

ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

నవతెలంగాణ నల్లగొండ కలెక్టరేట్



జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో గల మరియా రాణి క్యాథలీక్ చర్చిలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి వారికి గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నుండి వచ్చిన ఫాదర్ జార్జ్ బిషప్ ఆధ్వర్యంలో ప్రత్యేకమైన ప్రార్థనలను చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, మారగోని గణేష్, చర్చ్ మత పెద్దలు తుమ్మ జోసెఫ్‌రెడ్డి, విచారణ గురువు ఫాదర్ ఆరోగ్య రాజు, చర్చి కౌన్సిల్ దాసరి శౌరిరాజు, కొంక కిరణ్, రామిని కిరణ్, లూరుదురెడ్డి, ఎం.ఆంతోని, గాలి రాజు, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : మిర్యాలగూడలో గుడ్ ఫ్రైడే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. హౌస్ ఆఫ్ ప్రేయర్ విశ్వాస పరిచర్య ప్రార్థన మందిరంలో 72 గంటల పాటు ఉపవాస దీక్షలు చేశారు. ఏసుక్రీస్తు శిలువ యాత్రను కొనసాగించారు. సుమారు 300 మంది ఉపవాస దీక్షలు ఉండి ఏసుక్రీస్తు గురించి వివరించారు. భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నియోజకవర్గంలోని అన్ని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస ఆధ్వర్యంలో చర్చిల్లో పిల్లలకు ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ హన్య నాయక్, రమాబాయి, డేవిడ్, సంధ్యారాణి, వీణరాణి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

బక్క శ్రీనివాస్‌కు నివాళ్లు

నల్లగొండ రూరల్ : కనగల్ మండలం దోరెపల్లి గ్రామానికి చెందిన బక్క శ్రీనివాస్ అనారోగ్యంతో మరణించారు. శుక్రవారం ఆయన మృత దేహానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజుయాదవ్ పూల మాలలు వేసి నివాళలర్పించి, కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బక్క లింగయ్య, కిన్నెరా లక్ష్మయ్య, బక్క నర్సింహా, బర్పటి వెంకన్న, బీష్మ నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా రక్తదానం

నవతెలంగాణ-నల్లగొండరూరల్

సమస్త నారాయణపురం మండలం పుట్టపాక గ్రామానికి చెందిన పెట్టి రామచంద్రం శుక్రవారం రెడ్‌క్రాస్ సంస్థకు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. జిల్లా రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్‌కి స్వచ్ఛందంగా నాలుగవసారి రక్తదానం చేసినట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విషయం తెలుసుకున్న జిల్లా రెడ్ క్రాస్ చైర్మెన్ గోలి అమరేందర్‌రెడ్డి, జేఆర్‌సీ కోఆర్డినేటర్ మందడి నర్సిరెడ్డి, జిల్లా రెడ్ క్రాస్ యూత్ కోఆర్డినేటర్ మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి యువకుడిని అభినందించారు.

పశాంత వాతావరణంలో రంజాన్ ఉపవాసాలు

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి



ముస్లిం సోదరులు ప్రశాంత వాతావరణంలో రంజాన్ పర్వదిన ఉపవాస దీక్షలు జరుపుకోవాలని గుడిపల్లి ఎస్ఐ ఏ.రంజిత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అంగడి పేట స్టేజీ వద్ద గల ఎ1 బాబా కూరగాయల దుకాణ యజమాని షేక్ షంసీర్ అలీ మజీద్‌లో దాదాపు 100మంది ముస్లిం సోదరులకు ఎర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ముఖ్య అథితిగా హజరై మాట్లడారు. ఈ కార్యక్రమంలో అలీ, షేక్ వలీ, గాలిబ్, ఇబ్రహిం, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త జమల్పురి వెంకటయ్య మృతి చెందారు. విషయం తెలుసుకున్న నాంపల్లి మండలం రైతుబంధు సమితి కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, నాంపల్లి మండలం ఎంపీపీ ఏడుదోడ్ల శ్వేతా, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఏడుదోడ్ల ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం వెంకటయ్య మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంత్యక్రియల నిమిత్తం ఆయన కుటుంబ సభ్యులకు 15 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం పాడమోసి అంతక్రియలో పాల్గొన్నారు. అదే గ్రామానికి చెందిన బుషిపాక నర్సమ్మ చనిపోవడంతో నర్సమ్మ మృత దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ బెక్కం రమేష్, ఉప సర్పంచ్ ఆవుల వెంకటయ్య, వార్డు సభ్యులు గడ్డి పుల్లయ్య, గుండు రఘుపతి, అన్నెపాక ఈదయ్య, పగిళ్ల అంజయ్య, నాయకులు మారగోని యాదయ్య, పచ్చిపాల రామకృష్ణ, నల్లపు మల్లయ్య, దుబ్బ జనార్ధన్, దుబ్బ కృష్ణయ్య, సురిగి నరసింహ తదితరులు పాల్గొన్నారు.